సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 18 - ఆదివారం 24 జూలై, 2016 సంపుటి : 1 సంచిక 43 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00




## ఎన్‌టిఆర్ క్యాంటీన్‌కు ఆదరణ

**రాజధాని ప్రతినిధి - వెలగపూడి :** వెలగపూడిలో నిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ క్యాంటీన్లకు నానాటికీ ఆదరణ పెరుగుతోంది. సచివాలయ నిర్మాణంలో పాల్గొంటున్న కార్మికులు, వెలగపూడి పరిసర గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు, వివిధ వర్గాలకు చెందిన సందర్శకులకు ఎన్‌టిఆర్ క్యాంటీన్ కడుపునింపుతుంది. ఉదయం మూడు ఇడ్లీలు సాంబారు, పచ్చడితో రూ.3 లకు, మధ్యాహ్నం పులిహోర, సాంబారుఅన్నం, పెరుగన్నం కేవలం రూ. 13 లకే సరఫరా చేస్తుండడంతో కార్మికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తుళ్ళూరు మండలం లింగాయ పాలెంలో అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్వహణలో ఆహార పదార్థాలను తయారు చేసి రాజధాని ప్రాంతంలో ఎంపిక చేసిన గ్రామాలకు ప్రభుత్వం సరఫరా చేస్తోంది. పౌరసరఫరాల శాఖ మంత్రి పరిటాల సునీత క్యాంటీన్లు పరిశృలించి సంతృప్తి వ్యక్తం చేశారు.




## శాకంబరి ఉత్సవాలకు ఏర్పాట్లు

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** ఈ నెల 17 వ తేది నుంచి 19 వ తేది వరకు నిర్వహించే శాకంబరీ ఉత్సవాలకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని కూరగాయలతో అలకరించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. శాకంబరీదేవిగా దర్శనమిచ్చే దుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్లు నిర్మిస్తున్నారు. ఈ క్యూ లైన్లు కృష్ణాపుష్కరాలు, దసరా ఉత్సవాలు ఉండేలా పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శాకంబరీ ఉత్సవాలు సక్రమంగా నిర్వహించేందుకు ఒక్కో బాధ్యతను ఒక్కో అధికారికి అప్పగిస్తూ ఈవో సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆగష్టు 12 నుంచి ప్రారంభం కానున్న కృష్ణా పుష్కరాలకు ఇప్పటికే ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లు చేస్తున్నారు.కొండదిగువన ఘాట్లు, కననదుర్గ నగరంలో ఇతర ఏర్పాట్లు దాదాపు 50% పూర్తయ్యాయి.ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొండపైన, దిగువన ఏర్పాట్లు చేస్తున్నారు.



## దర్గా కూల్చివేత

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** అర్ధరాత్రి విజయవాడలో రథం సెంటర్‌లో ఉన్న సయ్యద్ షా ఖాదరీ దర్గాను కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారు. అర్ధరాత్రి బృందాలు ఏర్పాటు చేసి ఈ చర్యలు చేపట్టారు. నిర్వాహకులకు ఏలాంటి నోటీసులు కానీ, సమాచారం ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం, చేస్తున్నారు. కూల్చివేత సమాచారం తెలుసుకున్న దర్గా నిర్వహకులు, ముస్లింలు పెద్ద ఎత్తున ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. స్థానిక ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఘటన స్థలానికి చేరుకుని అధికారులతో మాట్లాడారు. అధికారులు మాత్రం తాము దర్గా తొలగించడంలేదని, చూట్టూ ఉన్న షాపులు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో వాటిని తొలగించామన్నారన్నారు. ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం అనుమానుషమని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం దర్గా కమిటీకి సమాచారం అందించామని అంటున్నారు. దర్గాను పునర్నిర్మించాలని అయిలేస్ సున్నతి జామాత్ కమిటీ డిమాండ్ చేసింది.




## చతికిలబడిన సర్వే !

**విజయవాడ, (రాజధాని వార్తలు ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాసాధికారిక సర్వే జిల్లాలో చతికిలపడింది. అటు గ్రామాల్లో గాని, ఇటు పట్టణాల్లో గాని ఏ మాత్రం సర్వే ముందుకుసాగడం లేదు. ఈనెల 8న జిల్లాలో సర్వే చేపట్టారు. కాని ఇప్పటి వరకు వందల సంఖ్యలోనే కుటుంబాల వివరాలు సేకరించగలిగారు. ప్రధానంగా సాంకేతిక సమస్యలతో సర్వే ముందుకు సాగడం లేదు. జియో ట్యాగింగ్ చేసేందుకు అవసరమైన జిప్పర్ కోడ్ అంతర్జాలంలో తెరచుకోకపోవడంతో సమస్య ఎదురవుతుంది. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన లేకపోవడం ఒక ఎత్తయిత,అసలు డివిజన్ స్థాయి అధికారులు స్థాయి సమస్యను ఏంటో గుర్తించలేకపోతున్నారు. దీంతో పట్టణం పల్లె అనే తేడా లేకుండా సర్వే చతికిలబడింది. పిడుగురాళ్ల పట్టణంలో నాలుగు రోజుల వ్యవధిలో మూడు కుటుంబాల వివరాలు సేకరించగలిగరంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రజాసాధికారిక సర్వే ద్వారా అనేక అంశాలను సేకరించి వాటి ద్వారా సంక్షేమ పథకాలను ఇతర ప్రజా ప్రయోజనాలను తీర్చాలన్నది లక్ష్యంగా సర్వే చేపట్టారు. ప్రధానంగా నిజమైన వెనుకడిన వర్గాలకు న్యాయం చేయాలన్నది ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 17 శాఖలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పౌరసరఫరాలు, ఉపాధి హామీ, పింఛన్లు, వెబ్‌లాండ్ , ఆస్తిపన్ను, గృహనిర్మాణం, ఉపకార వేతనాలు ఇలా అనేక అంశాలను సర్వేతో తెలుసుకోవచ్చు. సర్వే చేస్తున్న గణకులను కదిలిస్తే జిప్పర్ కోడ్ రావడం లేదనే సమాధానం వినిపిస్తుంది. అది కనుక వస్తే మిగతా వివరాలన్ని సమగ్రంగా వస్తాయి. అని చెబుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. కానీ ఎక్కడికెళ్లినా వారికి ఎదురవుతున్న సమస్య ఒక్కటే. జిప్పర్ కోడ్ రావడం లేదు. ఉదయం నుంచి ఇప్పటి ఎక్కడా పని కావటం లేదు. ఏమి చేయాలన్నది అధికార యంత్రాంగానికి కూడా అంతుపట్టడం లేదు. తాజా పరిస్థితి గమనిస్తే సర్వే ఇప్పట్లో పూర్తయ్యేటట్లు కనిపించడం లేదు. తాజా పరిస్థితి గమనిస్తే సర్వే ఇప్పట్లో పూర్తయ్యేటట్లు కనిగణకుడు రోజుకు 14 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. కాని ఇక్కడ ఒక్క కుటుంబం కూడా సర్వే కావడం లేదు. మొత్తం సర్వే 45 రోజుల్లో జిల్లా మొత్తం మీద చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది గణకులు ఈ పనిలో ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో జిప్పర్ కోడ్ వస్తుంది. జిల్లా వ్యాప్తంగా గమనిస్తే మధ్యాహ్నానికి ప్రభుత్వపరంగా ఉన్న సమాచారం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 509 కుటటుంబాలకు మాత్రమే సర్వే జరిగినట్లు తేలింది. ప్రభుత్వం సాంకేతికపరమైన సమస్యలను

➤ మిగతా 4లో..

## ఈవారం రాజధాని

- ఐఎస్ ఉగ్రదాడుల్లో 10 మంది పిల్లలతో సహా 84 మంది మృతి, 202 మంది గాయాలు, 25 మంది లైఫ్ సపోర్ట్ తీసుకుంటున్నారు
- తెలుగమ్మాయి జాహ్నవి నాలుగో శిఖరం అధిరోహణ
- జీఎస్టీ బిల్లుకోసం కాంగ్రెస్ నేతలను కలసిన అరుణ్‌జైట్లీ
- అసదుద్దీన్‌పై దేశద్రోహం కేసు నమోదు
- సురక్షితంగా తల్లి ఒడిన చేరిన విజయవాడ ఆసుపత్రిలో అపహరణకు గురైన పసికందు
- రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే మా ప్రధాన ధ్యేయం : మేకపాటి రాజమోహన్ రెడ్డి
- ఎంపీ రాయపాటికి సతీ వియోగం
- విజయవాడ, రాయలసీమలో ఆర్టీసీ ఆసుపత్రుల నిర్మాణం

## విజయవాడ బస్టాండుకు కొత్త సొబగులు...




**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో విజయవాడ బస్టాండ్ కొత్తసొబగులు దాల్చింది. అందులో అనేక కొత్త హోటళ్లతోపాటు, ఎల్‌వీ కంటి ఆసుపత్రి, ఐసిఐసీ బ్యాంకు, ఎస్‌బీఐ ఏటియంలు ఏర్పాటు చేశారు. టైమ్ పాస్‌కు క్యారమ్స్ ఆడుకోవచ్చు. అంతేకాకుండా పీవీఆర్ లాంటి సినిమా థియేటర్ వై స్ర్కీన్ ఉంది. అతి పెద్ద టీవీలు ప్రయాణీకులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి.

➤ మిగతా 2లో..










నూతనంగా నిర్మించిన సిటీ బస్టాప్



అత్యాధునిక సినిమా థియేటర్

మంచితనానికి మరో పేరు మాణిక్యాలరావు 2లో

మానవాళికి బ్రాహ్మణులు చేసిన మహోపకారాలు 3లో

## రష్యాలో చంద్రబాబు పర్యటన

- అమరావతికి మాస్కో సహకారం
- ఆ రాష్ట్రానికి ఐటిలో ఏపీ సహకారం
- పది మందితో వర్కింగ్ గ్రూపు



**రాజధాని,ప్రతినిధి- విజయవాడ :** రష్యాలోని చెలబిన్స్ ప్రావిన్స్, ఆంధ్రప్రదేశ్ కలిసి పని చేయాలని నిర్ణయించాయి. రాష్ట్రంలో భారీ పరిశ్రమల ఏర్పాటుకు చేయూ తనిచ్చేందుకు చెలబిన్స్ అంగీ కరించింది. ఆ రాష్ట్రంలో ఐటి సహ కారం అందించేందుకు ఏపి సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందుకు పది మంది సభ్యులతో వర్కింగ్ గ్రూపు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రష్యా పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబు నాలుగో రోజు మంగళవారం పలు రాష్ట్రాల గవర్నర్లు, రష్యా ప్రముఖులతో భేటీ అయ్యారు. వచ్చే ఏడాది మార్చిలో భారత్ పర్యటన సందర్భంగా పలు ప్రాజెక్టులకు కార్యరూపం దాల్చేలా చూడాలని చెలబిన్స్ ప్రావిన్స్ గవర్నర్ బోరిస్‌ను చంద్రబాబు కోరారు. చెలబిన్స్‌కు పూర్తిగా ఐటి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాజధాని అమరావతిలో ప్రభుత్వ భవన నిర్మాణాలకు మాస్కో నగర పాలక సంస్థ సహకారం అందించేందుకు ముందుకు వచ్చింది. మా స్కో కార్పొరేషన్ విజ్ఞాన, పారిశ్రామిక విధాన విభాగాధిపతి ఒలెగ్ బొచరోవ్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. నూతన రాజధానిని ప్రపంచ స్థాయిలో నిర్మించేందుకు అవసరమైన టెక్నాలజీ తమ వద్ద ఉన్నట్లు బొచరోవ్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా స్మార్ట్ నగరాల నిర్మాణాల్లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం 25 బిలియన్ యూరోల బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. మాస్కోలో అనేక స్టార్టప్ కంపెనీలు వస్తున్న నేపథ్యం లో ప్రపంచంలోని టెక్నో పార్కుల అధిపతులతో చర్చలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. సిఎం గాజ్‌ప్రోమ్ బ్యాంక్ మొదటి ఉపాధ్యక్షులు యాంట్ సెంటర్‌తో సమావేశమయ్యారు. భారత్ మార్కెట్‌లో ప్రవేశించేందుకు గాజ్‌ప్రోమ్ బ్యాంక్ ఆసక్తిని కనబరిచింది. యంత్ర సామగ్రి తయారీ పరిశ్రమల్లో పెట్టబడులు పెట్టేందుకు యాంట్ సంసిద్ధతను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారీ పరిశ్రమలను సాధ్యమైనంత వరకు ఎక్కువ ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రానికి వచ్చేందుకు ఇదే మంచి తరుణమని చంద్రబాబు చెప్పారు. అనంతరం చంద్రబాబు స్వెర్డ్‌లోవ్స్క్ గవర్నర్ ఎవిజినీ కుయివషెవ్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పాలనపై ఆయన సిఎంను ప్రశంసించారు. రెండు రాష్ట్రాల సంయుక్త నిర్వహణలో వెంచర్స్‌కు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు. పరస్పర సంప్రతింపుల కోసం ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, త్వరలో ఒక బృందాన్ని ఏపికి పంపిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సీఎం

➤ మిగతా 2లో..

## ప్రత్యేక హోదా... ఆంధ్రుల హక్కు

**కె.వి.పి ప్రవేశపెట్టే బిల్లుకు పార్టీకతీతంగా మద్దతు ఇవ్వాలి**

**విజయవాడ, (రాజధాని వార్తలు ప్రత్యేక ప్రతినిధి) :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యులు కె.వి.పి రామచంద్రరావు రాజ్యసభలో ఒక ప్రైవేటు బిల్లును ప్రవేశపెడుతున్నారు. గత సమావేశాల్లోనే ఈ బిల్లుపై చర్చ జరగాల్సి వుండగా సమయం లేదంటూ సమావేశాలు ముగించడంతో ఈ సమావేశాల్లో బిల్లు తెరపైకి తీసుకువస్తున్నారు. కె.వి.పి రామచంద్రరావు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అనే అభిప్రాయాన్ని పక్కనపెట్టి రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు ఈ బిల్లును బలపర్చాలని నవ్యాంధ్ర ప్రజలంతా కోరుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంతోపాటు అనేక రకాల సంక్షోభాలను ఎదుర్కొంటోంది. రాజధాని నిర్మాణం, తాత్కాలిక రాజధాని ఏర్పాట్లు, సెక్రటేరియెట్, అసెంబ్లీ తదితర భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశవిదేశాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ, అనేక దేశాలతో అనేక రకాల ఒప్పందాలు కుదుర్చుకుంటూ పారిశ్రామికీకరణకు, పెట్టుబడులకు కృషి చేస్తున్నారు. తద్వారా రాష్ట్రంలో పరిశ్రమలు పెరిగి నిరుద్యోగ సమస్యను తగ్గి, జాతీయ స్థూల ఆదాయం పెరిగి,రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు.అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వాటంతట అవే రాష్ట్రంలో ఏర్పడతాయి. దేశ, విదేశాల్లో పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌కు క్యూ కడతారని, నిరుద్యోగులు ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా రాకపోతే ఉద్యోగాలురావని ఇప్పటికే అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న నేపథ్యంలో నిరుద్యోగుల భావోద్వేగాలను గుర్తించి అన్నిపార్టీలు సమైక్యంగా ప్రత్యేక హోదా కోసం కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. నిధులతో ప్రజల్ని జోకొట్టాలని చూస్తున్న కేంద్రానికి బీజేపీ

➤ మిగతా 2లో..

# రాజధాని వార్తలు

కలం

## రమ్య మృతి పాపం ఎవ్వరిది ?

ఇరవై ఏళ్లు కూడా లేని పిల్లకుంకలు, తాగి రాష్ డ్రైవింగ్ జరిపి రోడ్డు ప్రమాదాలకు కారణం అవ్వడం ఏమిటి ? సమాజం ఎటు పయనిస్తోంది ? ఈ పరిస్థితి తలెత్తడానికి కారణం ఏమిటి ? ఇవన్నీ సామాజిక వేత్తల మదిని తొలుస్తున్న ప్రశ్నలు...చిన్నారి రమ్య ప్రాణాలు తీసిన వారిని కఠినంగా శిక్షించాలని ర్యాలీలు, ఆందోళనలు జరుపుతున్నారు... నిజమే ఆ వయస్సులోనే తాగటమేమిటి ? బైకులు, కార్లు నడిపి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారంటే వారికి ఇంత నిర్లక్ష్యం ఎక్కడి నుంచి వచ్చింది ? అసలు ఇంత చిన్నవయస్సులోనే వారికి మద్యం అందుబాటులో ఉండేట్టు చేసింది ఎవరు ? ఇవన్నీ సమాజం ఆలోచించాలి ...వీటిమీద సమగ్ర విశ్లేషణ జరిపితేనే భవిష్యత్ నిర్ణయాల ప్రాతిపథిక అర్థం అవుతుంది. డబ్బు సంపాదన కొందరికి ఎంత కష్టమవుతుందో, మరికొంత మందికి అంతే సులువవుతుంది... సంపాదనపై యావ పెరిగి వారి పిల్లలను క్రమశిక్షణలను పట్టించకోకుండా అపరాధభావానికి గురై దానిని తప్పించుకోవడానికి విచ్చలవిడిగా డబ్బులిస్తారని మానసిక శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. ఇదివరలో ఈ ధోరణి పోలీసు శాఖలో ఎక్కువగా ఉండేదని ఆశాఖ అత్యున్నత అధికారులే తెలిపారు. వేళాపాలా లేని ఉద్యోగ భాద్యతలు, తీరికలేని విధినిర్వహణలు కొనసాగించడం వల్ల పిల్లలు అవలక్షణాలకు గురవుతున్నారన్నారు. అయితే ఇప్పుడు ఈ జాఢ్యం అన్ని శాఖలకు విస్తరించింది. తల్లిదండ్రులు ఉద్యోగాలు, కొండమీద కోతిని కూడా కొనివ్వగల స్తోమత, ఇదివరకటి లా కాకుండా ఫ్రెండ్లీగా మెలిగే పేరెంట్స్, న్యూక్లియర్ ఫామిలీస్ కలబోతతో ప్రస్తుత పరిస్థితి తలెత్తింది. ఈ తరం పిల్లలు దేనికోసం వెతుక్కోనక్కర్లేదు.. అన్నీ వాళ్ల కాళ్లదగ్గరకే వస్తాయి. ఎందుకంటే ఈ తరంలోని వాళ్లంతా ఒక్కరూ లేదంటే ఇద్దరు పిల్లలకు మాత్రమే అవకాశం ఇచ్చి వారిని మాత్రమే స్వర్గసుఖాల్లో ముంచి తేల్చాలని భావిస్తుండటంతో ఈ పరిస్థితి దాపరించింది.

ఇందులో ముఖ్యపాత్ర ప్రభుత్వానిదే.. ఎందుకంటే మన రాష్ట్రంలో మంచి నీరు దొరకని గ్రామాలు చాలా ఉన్నాయి. ఇప్పటికీ చాలా చోట్ల రెండురోజులకొకసారి మంచి నీళ్లు అందిస్తున్నారు. మరికొన్ని చోట్ల సుదూర తీరాలకు వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకోవాల్సిన అగత్యం ఉంది. అదే మద్యం విషయానికి వస్తే పూర్తి వ్యతిరేకంగా ప్రభుత్వం పనిచేస్తోంది. వాడవాడకో మద్యం దుకాణం... అది చాలదన్నట్లు బెల్టు షాపులు , పట్నాల్లో బడి,గుడి తేడాలేకుండా ఒకటే పర్మిషన్లు, ఇక మెట్రోపాలిటన్ నగరాలకొస్తే అంతర్జాతీయ స్థాయిలో విదేశీయులకు మక్కువ కలిగించాలని 24 గంటలు బార్లు, పబ్‌లు అందుబాటులోకి తెచ్చిందెవరు ? దీనిపై ప్రభుత్వాలు ఏమని సమాధానం చెబుతారు ? ఒకవేళ విదేశీయులకోసం బార్లు తెరవాలంటే వారికోసమే ప్రత్యేకంగా కొన్ని కేటాయించాల్సి ఉంది. ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖతో సమావేశం జరిపి ప్రతిఏడాది అమ్మకాలను రెట్టింపు చేయాలని చెప్పటంలో ఉద్దేశ్యమేమిటి ? ప్రజల బలహీనతలపై అధికారులు, ప్రభుత్వం సొమ్ముచేసుకుంటమే ప్రధాన లక్ష్యమా ? ప్రజాక్షేమంతో ప్రభుత్వాలకు సంబంధం లేదా ? గత ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 4,382 కోట్లు మద్యంపై సమకూర్చుకోగా, 2016-17 నాటికి రూ. 5726 కోట్లకు రాబడిని పెంచాలని ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించడాన్ని ఏమనుకోవాలి ?

చిన్న పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు వారికి దగ్గరలో బ్లేడ్లు, కత్తులు, చాకులు లాంటి వస్తువులు ఏమీ పెట్టంకదా ఎందుకంటే వాళ్లు తెలియక గాయాలుచేసుకుంటారని...మరి ప్రభుత్వం ఎందుకింత అస్తవ్యస్తంగా ప్రవర్తిస్తుంది? అవసరం లేకుండానే బైకులు,కార్లు, పెద్దమొత్తంలో డబ్బులిచ్చే తలిదండ్రులు, మరోవైపు పబ్‌కల్చర్‌ని పెంచి పోషిస్తున్న ప్రభుత్వం ఇంతకంటే ఏంకావాలి టీనేజ్ పిల్లలు చెడిపోవడానికి? ముందు శిక్షించాల్సింది వీరినే అతరువాతే పిల్లల ... అసలే కోతి..ఆపై కల్లుతాగి, నిప్పులు తొక్కినట్లుంది ప్రస్తుత టీనేజ్ పిల్లల సంగతి...చాలా ఛానల్స్ డబ్బుతో కొవ్వెక్కిన యువకులారా... మద్యంతో కిక్ ఎక్కకపోతే దాంట్లో పురుగు మందులు కలుపుకు తాగండి... అంతేకాని ప్రమాదాలకు పాల్పడి వ్యక్తుల ఉసురుతీయకండని ప్రచారం చేస్తున్నాయి... అసలు సమస్య ఎక్కడ మొదలైందో తెలుసుకోకుండా కేవలం వ్యక్తులనో, అప్పటికప్పుడు బార్లు, పబ్‌లనో ఆడిపోసుకోవడం ఏ లాభం ? అయినా డబ్బున్న అందమైన పిల్లలు చనిపోతే హోరెత్తించే ఈ ఛానల్స్ పేదవారు చనిపోతే ఇదే ప్రాముఖ్యత నెందుకు ఇవ్వవూ ? ...

## 31న ఆర్థిక సంస్కరణల సదస్సు

**రాజధాని ,(గుంటూరు) :** గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం, కేవీఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో "ఆర్థిక సంస్కరణల అమలు-ప్రభావం-ఫలితాలు" అనే అంశంపై ఈనెల 31న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ దేశంలో నూతన అర్థిక సంస్కరణలు అమలు జరిగి 25 ఏళ్ళు గడిచాయని, వాటి ప్రభావం మహిళలు, వృత్తిదారులు, వ్యవసాయ, సామాజిక, పారిశ్రామిక రంగాలపై ఏ మేరకు ఉన్నదో సదస్సులో విశ్లేషిస్తామని తెలిపారు. 31వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకూ సదస్సు జరుగుతుందని, ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ఆంధ్ర వర్శిటీ మాజీ ప్రొఫెసర్ కేఎస్ చలం, సెంట్రల్ వర్శిటీ ప్రోఫెసర్ ఎన్. పురేంద్ర ప్రసాద్, పద్మావతి వర్శిటీ ప్రొఫెసర్ కె.విజయ లక్ష్మి ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్ర ప్రతినిధుదులు పాశం రామారావు, నూతలపాటి కాశిదాసు, ఈమని అప్పారావు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి. లక్ష్మణరావు పాల్గొన్నారు.




# మంచితనానికి మరో పేరు మాణిక్యాలరావు



గౌ॥ పైడికొండల మాణిక్యాలరావు
దేవాదాయశాఖ మంత్రివర్యులు

ఫలితం కోసం ఎదురు చూడకుండా పనిచేయమంటారు పెద్దలు. ప్రతి పనికి ఫలితం ఆశించటం సమంజసం కాదని మేధావులు అభిప్రాయపడుతుంటారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికైన పైడికొండల మాణిక్యాలరావు సరిగ్గా అదే చేశారు. ఆశించని ఫలితం, ఊహించని విధంగా ఆయన్ని అందలం ఎక్కించింది. అసెంబ్లీ ఎన్నికలకు పోటీచేసే సువర్ణ అవకాశం లభిస్తుందని ఆయన ఊహించివుండరు. అదృష్టం కలిసొస్తే, అవకాశాలకు మార్గాలు వాటికవే తెరుచుకుంటాయని భగవంతుని మీద నమ్మకం వున్న ప్రతి ఒక్కరు విశ్వసిస్తారు. మాణిక్యాలరావు విషయంలో సరిగ్గా అదే జరిగింది. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యంలేదు.ఆయన కొనసాగుతున్న పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో ఆదరణ అంతంత మాత్రమే. అధికారం అందుకోగల సత్తా, సామర్థ్యం వున్న పార్టీలు మాణిక్యాలరావుకు అసెంబ్లీ టికెట్ ఇచ్చే అవకాశం అసలేలేదు. ఒకవేళ స్వతంత్రునిగా పోటీ చేయటానికి అవసరమైన ఆర్థిక వనరులు లేవు. ఆయనకు ఉన్నాదల్లా ఆత్మ విశ్వాసం. చిత్తశుద్ధి, కర్తవ్యదీక్ష, చేయగలిగింది మాత్రమే చెప్పాలనే తత్వం. చెప్పింది చేసితీరాలనే పట్టుదల. చిన్నప్పటి నుంచి ఆయన అలవరచుకొన్న సుగుణాలు అవే. మాణిక్యాలరావులో మంచితనం,మాట నిలకడ అంచనాలకు మించేవుంది. అవన్నీ మాటలుగా చెప్పుకోవటానికే పరిమితం, ఆ మాటలు ఓట్లు ఇవ్వవు. ఆయన నిబద్ధతను, నిక్కచితనాన్ని గుర్తించిన భారతీయ జనతాపార్టీ ఆయనకు సీటుయిచ్చింది. ఊహ తెలిసినప్పటి నుంచి ఆర్.యస్.యస్. ఆశయాలను అమలు చేయటానికి అహర్నిశలు శ్రమించారు. ఒక్కశ్రమతోనే ఓట్లు సంపాయించుకోవచ్చును కోవటం వట్టి భ్రమే! పోనీ తాడేపల్లి గూడెం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి బలం వుందనుకోటానికి వీల్లేదు.

1952లో మనకు సారస్వత ఎన్నికలు జరిగితే, అక్కడ నుంచి భారతీయ జనతాపార్టీ అభ్యర్థి విజయం దగ్గరకు రాలేదు సరికదా! అసలక్కడ నుంచి పోటీ చేసిన సందర్భాలు కూడా లేవు. పోనీ అక్కడ నుంచి వేరే పదవులకు పోటీ చేసి ఆ పార్టీ తరపున విజయం సాధించిన సందర్భాలున్నాయా? అంటే అదీ లేదు. పోనీ ఆ ప్రాంతంలో మంచి గుర్తింపు పొందిన బి.జె.పి. నాయకులెవరైనా ఉన్నారా? అంటే అదీలేదు. అలాంటి నియోజకవర్గంలో పోటీ చేయమని అధిష్ఠానం టికెట్టు ఇచ్చి, వెన్నుతట్టి, ప్రోత్సాహించినంత మాత్రాన ప్రజలు మెచ్చి, ఓట్లు గుమ్మరిస్తారనుకోవటం అత్యాశ మాత్రమే. భవిష్యత్ ఊహించుకొని, పరిస్థితులను అంచనా వేసుకొని పలాయనం చిత్తగించే మనస్తత్వం మాణిక్యాలరావుది కాదు. నదురు బెదురు లేకుండా, జంకు గొంకు లేకుండా నమ్మిన సిద్ధాంతాలను అమలు చేయటానికి ముందుకు సాగటమే ఆయనకు అలవాటు. ఎన్నికల సమయంలో కూడా ఆయన అదే చేశారు.అవకాశం ఉన్నంత వరకు శ్రమించారు. ఓటర్లకు తన ఆశయాలను వివరించి, విడమరిచి చెప్పే ప్రయత్నం చేశారు. ఆయన నమ్మిన భగవంతుడు ఆయన్ని కరుణించాడు. ఆ గెలుపు భగవత్‌కృప కాకపోతే ఏమిటి? ఒక సాధారణ పోటోగ్రాఫరు అసెంబ్లీకి ఎన్నిక కావటం సంభవమా? నోట్లు పంచకుండా ఓట్లు రాలని స్థితిలో నేటి ఎన్నికల తీరుతెన్నులున్నాయి. ఒక అసెంబ్లీ ఎన్నికలకు కోట్లు ఖర్చు చేసే సంస్కృతి కొనసాగుతున్న దశలో ఒక సాధారణ ఫోటోగ్రాఫరు ఎంత ఖర్చు చేయగలడు? ఎన్ని ఓట్లు కొనగలరు? లాంటి ఊహక్కుడా తావివ్వకుండా ముందుకు సాగారు. మాణిక్యాలరావు.

ఎన్నికల విషయంలోనే కాదు, ఇక్కడ విజయం సాధించివారు మంత్రి పదవులను దక్కించుకోవటంలోనూ చారిత్రక సత్యాలు కొన్ని ఉన్నాయి. స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధేయవాది, స్వంత ఆస్తులను ప్రజలకు దానం చేసినవాడు చింతలపాటి శ్రీరామచంద్ర వరప్రసాద మూర్తిరాజు. 1952 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు.1978లో కూడా కాంగ్రెస్(ఐ) పార్టీ అభ్యర్థిగానే గెలుపొందారు. మూర్తిరాజుగారు 1972లో పి.వి. నరసింహారావు మంత్రి వర్గంలో దేవదాయ శాఖమంత్రిగా కొనసాగారు.1983లో తెలుగుదేశం తరపున విజయం సాధించిన ఈలి ఆంజనేయులు 1983 నాటి రామారావు గారి తొలి మంత్రి వర్గంలో దేవాదాయ శాఖమంత్రిగా పనిచేశారు. కొన్ని నెలలకే ఆంజనేయులు మృతి కారణంగా 1983లోనే ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి.వారి భార్య వరలక్ష్మీ టి.డి.పి. అభ్యర్థిగా విజయం సాధించింది.1985లో ఎర్రా నారాయణ స్వామి ఈ నియోజకవర్గం నుంచి టి.డి.పి. అభ్యర్థిగా విజయం సాధించారు.జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో ఈలి వరలక్ష్మీ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు.ఆమె విజయాలు రెండు ఉప ఎన్నికల్లోవి కావటం గమనార్హం. ఎర్రా నారాయణస్వామి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా కూడా కొంతకాలం కొనసాగారు. ఎర్ర నారాయణస్వామి శాసనమండలి సభ్యులుగా ఉన్నప్పుడు మంత్రిగాను, ఒకసారి రాజ్యసభ సభ్యునిగా కూడా కొనసాగారు. 2009 లో విజయం సాధించిన ఇ.వి. మధుసూధనరావు ఈలి ఆంజనేయుల కుమారుడు. ఈలి వరలక్ష్మీ ఆంజనేయుల భార్య.

– దాసరి ఆళ్వారస్వామి
(నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు)

### తెలుగుదేశం సహకారం !

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. 1998-2004 మధ్యకాలంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షునిగా కూడా కొనసాగారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి మంచి బలమున్న మాట కాదనలేని నిజం. 1983 నుంచి ఆరుసార్లు ఇక్కడ ఆ పార్టీ విజయం సాధించింది. తెలుగుదేశం భారతీయ జనతా పార్టీకి మధ్య సుహృద్భావం నెలకొంది. ఇవి రెండు కూడా యన్. డి.ఎ. కూటమి లోనివే.2014 ఎన్నికలకు ముందు ఈ రెండు పార్టీలు సీట్ల సర్దుబాటుకు వచ్చాయి. అందులో భాగంగా తాడేపల్లిగూడెం స్థానం భారతీయ జనతాపార్టీకి దక్కింది. తెలుగుదేశం క్యాడరు మొత్తం మాణిక్యాలరావు విజయానికి కృషి చేయటం వల్ల ఆయన విజయం సులభమైంది.

### ఊహ తెలిసినప్పటి నుంచి ఆర్.యస్.యస్

చిన్నతనం నుంచి ఆర్. యస్.యస్. ఆశయాలను అలవరచుకోవటమే కాదు, అమలు చేయాలనే తాపత్రయపడ్డారు. విశ్వహిందూ పరిషత్‌లో కూడా చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందారు. తన ఆశయాలను అమలు పరచటం కోసం మానవతా స్వచ్ఛంధసేవా సంస్థను ఏర్పాటు చేశారు. తూర్పు గోదావరి అతి పెద్ద జిల్లా, తనకు అందుబాటులో ఉన్నంత వరకు, అవకాశం చిక్కినంత వరకు 30 మంద లాల్లో ఆ స్వచ్ఛంధ సంస్థ ద్వారా సే వా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మానవతా సంస్థ ద్వారా శీతల శవ పేటికలను ఉచితంగా అందిస్తున్నారు. ఏడు శాంతి రథాలను ఏర్పాటు చేసి, పార్థివదేహాలను తరలిస్తూ దు:ఖసాగరంలో ఉన్న ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. చిన్న చిన్న నీటిబిందువులే మహా సముద్ర మౌతాయంటారు. ప్రజలకు ఆయన అందిస్తున్న ఈ చిరు సహకారమే ఆయన్ని గెలిపించింది.మంత్రిపదవిని కట్టబెట్టింది.

# కొత్త సొబగులు...

➢ మొదటి పేజీ తరువాయి

ఎక్కడ చూసినా కుర్చీలు ఏర్పాటు చేయడంతో ప్రయాణీకులు బస్సుకోసం నిలబడే అవసరం లేకుండాపోయింది. దీంతో యువకులంతా మహా సంతోషం వ్యక్తం చేస్తుంటే, సాంప్రదాయ వాదులు మాత్రం ఏ మాత్రం మానసిక పటుత్వం లేకపోయినా యువకులంతా ఇక్కడే డబ్బులు పోగొట్టుకుంటారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండు నుంచి బయటికి వచ్చి విజయవాడలో అనేక ప్రాంతాలకు వెళ్ల వలసిన ప్రయాణీకుల కోసం పాత సిటీబస్సుల స్థానే ఎదురుగా ఉన్న స్థలంలో కొత్త రేకులషెడ్డు అందంగా రూపొందించారు. వీటిలో ఫ్యాన్లు, అనేక స్టాల్సుతో పాటు ఏటియంలు కూడా ఉన్నాయి. ఇంకా అనేక పనులు పూర్తి కావాల్సి ఉంది. వీటితో విజయవాడకు కొత్త రూపురేఖలు వస్తాయనడంలో సందేహం లేదు.

**ఇకపై ఏపీఎస్ఆర్టీసీ పార్సిల్ సేవలు**

ఆధునిక పరిజ్ఞానం వాడకం... పార్సిల్ సేవలకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలనుకుని ఆర్టీసీ నిర్ణయించింది. బస్‌స్టేషన్‌కు వెళ్లి పార్సిల్ బుక్ చేసిన ఒకట్రెండు నిమిషాల్లోనే ఫోన్‌కు ఎస్సెమ్మెస్ అందుతుంది. పార్సిల్ ఏ బస్సులో (సర్వీసు నెంబరుతో) వెళుతుంది. గమ్యస్థానానికి ఎన్ని గంటలకు చేరుకుంటుందన్న వివరాలు తెలిసిపోతాయి. ప్రతి పార్సిల్‌కు ఆరేస్టీ ఓ యూనిక్ నెంబరు ఇస్తుంది. ఆ నెంబరుతో వినియోగదారులు తమ సుకోవచ్చు. ఆరు నుంచి 24 గంటల్లోపు పార్సిల్ డెలివరీ అయ్యేలా మార్గాల వారీగా ప్రత్యేకడిజైన్ చేసింది. తక్కువ బరువుండే కవర్లతో పాటు .. పెద్ద పెద్ద బ్యాగుల్లో పుష్పాలు, పండ్లు, కూరగాయలు వంటి ఉత్పత్తుల్ని కూడా ఈ సేవల్లో భాగంగా ఆర్టీసీ రవాణా చేస్తోంది. ఇందులో బెంగళూరు రూట్‌లో బస్సులకు ఎక్కువ గిరాకీ ఉంది. రైతులు, వ్యాపారులు ముందుకు వస్తే. వారి వ్యవసాయ ఉత్పత్తుల్ని కూడా రవాణా చేయాలని ఆర్టీసీ భావిస్తోంది. ప్రస్తుతం మాత్రం.. పెద్దపెద్ద బ్యాగులు కాకుండా, చిన్న కవర్ల ద్వారా పార్సిళ్లు పెద్దసంఖ్యలో వస్తున్నాయని ఆర్టీసీ వర్గాలు చెబుతున్నాయి. విజయవాడ బస్‌స్టేషన్ నుంచి నిత్యం దాదాపు వెయ్యి కవర్లు నియమించింది.

### మానవత్వానికి ఐసిస్ ప్రమాదకారి



**రాజధాని (హైదరాబాద్) :** మానవత్వానికి ఐసిస్ అత్యంత ప్రమాదకారి అని మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. సౌదీలోని మదీనా మసీద్‌పై ఐసిస్ జరిపిన మానవబాంబు దాడికి వ్యతిరేకంగా అర్ధరాత్రి ఇక్కడ మజ్లిస్ పార్టీ కేంద్ర కార్యాలయం దారుసలాంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 'కేవలం ముస్లింల కే కాదు, ప్రపంచ మానవాళికే ఐసిస్ ప్రమాదకరంగా మారనుంది.' అని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లి ముసుగులో ఉగ్రదాదులకు పాల్పడుతున్న ఐసిస్‌తో ఇస్లాంకు సంబంధం లేదన్ని స్పష్టం చేశారు. దాని అధినేత అబూబకర్ వచ్చి అబద్ధాలకోరని, ఇస్లాం పేరుతో ఇస్లాంను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాడని దుయ్యబట్టారు. పవిత్ర మదీనాపై ఉగ్రదాడి పెద్ద నేరమని, అది యావత్ ముస్లింలపై జరిగిన దాడి అని, ఇలాంటి దాడులను సహించేది లేదన్నారు. ఐసిస్ అంతం తప్పదని, దాని కోసం ముస్లింలు ఐక్యం కావల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్‌లు హిందుస్థాన్ ముస్లింలపై దుష్ప్రచారినికి పాల్పడుతున్నాయని ఆరోపించారు.

# ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు



సమైక్యాంధ్ర ఉద్యమంలో విద్యార్థుల మానవహారం (ఫైల్)

➢ మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్షంలో ఉండగా ప్రతిపాదించిన ప్రత్యేక హోదాను అమలు చేసేవరకు రాష్ట్ర రాజకీయ నాయకులు అలుపెరుగని పోరాటం చేయాలి. ఆనాడు పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా సమైక్యాంధ్ర కోసం పోరాటాలు చేసిన ప్రజలంతా ఈనాడు ప్రత్యేక హోదా కోసం మరో ఉద్యమాన్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అన్ని పార్టీలను ఢిల్లీకి తీసుకువెళ్ళాలి**

ఇదిలా ఉండగా ఆనాటి ప్రతిపక్ష నేత, ఈనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆనాడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా దాదాపు 15 సంవత్సరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం పార్టీ మాటమార్చిందనే విమర్శలను ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక హోదా సంజీవని కాదంటూ చంద్రబాబునాయుడు మాట్లాడడం సమంజసం కాదని ప్రతిపక్షాలు గొంతెత్తాయి. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి. ఈ అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రత్యేక హోదా కోసం పట్టుపట్టాలి. అవసరమైతే కేంద్రంపై పోరాడాలి. అందుకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఢిల్లీకి తీసుకువెళ్ళి కేంద్ర పెద్దలతో సంప్రదింపులు జరపాలి.

**హోదాతో పలు లాభాలు**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుతాయి. ఉచిత గ్రాంట్లు కూడా లభిస్తాయి. పారిశ్రామిక సంస్థలపై ఉన్న పన్నుల భారం తగ్గి రాయితీలు పెరుగుతాయి. దీనివల్ల రాష్ట్రంలో పరిశ్రమలు ఎక్కువగా స్థాపించబడి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీంతో కుటుంబ సంక్షేమం, రాష్ట్ర సంక్షేమం చేకూరతాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం అనేది నైతిక బాధ్యత అనేది గ్రహించాలి. రాష్ట్ర విభజన అనంతరం రాజధాని నగరమైన హైదరాబాద్‌ను కోల్పోయి, పారిశ్రామికపరంగా, ఆర్థికపరంగా, రాష్ట్రం సతమతమవుతున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి కేంద్రం ఆదుకోవాలి. ఇందుకోసం తెలుగు ప్రజలంతా ఒక్కటై పోరాడాలి. ఈ సందర్భంగా మహాకవి శ్రీశ్రీ ఉద్బోధించిన "తెలుగువీర లేవరా...దీక్ష బూని సాగరా" అన్న మాటలు స్ఫురణకు తెచ్చుకుని, తెలుగు ప్రజలంతా ఐక్యంగా, శాంతియుతంగా, రాజ్యాంగపరిధిలో ఉద్యమించి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించుకోవడానికి సమాయత్తం కావాలి.

### రాజధాని మినహా మరేదీ పట్టదా..?

**చంద్రబాబుకు కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మశ్రీ సూటి ప్రశ్న**

**రాజధాని ప్రతినిధి, (గుంటూరు) :** ప్రభుత్వం రాజధాని పేరుతో వేల కోట్ల వ్యాపారంలో నిమగ్నమైందని, ఇకనైనా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ సూచించారు. కలెక్టరేట్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ విభాగం ఆధ్వర్యంలో నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు రాజధాని నిర్మాణం ఒక్కటే తన బాధ్యత అన్నట్లుగా పని చేస్తున్నారని విమర్శించారు. రాజధాని నిర్మాణంలో వేల కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. బెల్టు షాపులు రద్దు చేయాలని, సురక్షిత మంచి నీరు సరఫరా చేయాలని కోరారు. తెలంగాణ ఎమ్మెల్సీ ఆకుల అలిత మాట్లాడుతూ నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక, నాయకులు కూచిపూడి సాంబశివరావు, వణుకూరి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగశెట్టి ఈశ్వరరావు పాల్గొన్నారు.

# రష్యాలో చంద్రబాబు పర్యటన

➢ మొదటి పేజీ తరువాయి

డ్యాష్‌బోర్డు గురించి బాబు ఆయనకు వివరించారు. రష్యన్ పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎస్ఎల్ఎంకె ఉక్కు కంపెనీ ప్రతినిధులతో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్రేగా బిలియన్ డాలర్లు భారత్‌లో పెట్టుబడి పెట్టేందుకు యసిద్ధంగా ఉన్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఇందుకు నీరు, భూమి అవసరమనగా, రాష్ట్రానికి వచ్చి ఆర్థికాభివృద్ధి సంస్థ (ఇడిబి) తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆ తర్వాత చంద్రబాబు బష్కోరొస్తాన్ ప్రభుత్వ డిప్యూటీ ప్రధానమంత్రి, షరనోవ్ డిమిత్రితో చర్చలు జరిపారు. చమురు శుద్ధి టెక్నాలజీలో ప్రపంచంలోనే తాము అగ్రస్థానంలో ఉన్నామని, ఇతర ప్రాసెసింగ్‌లతో పోల్చితే 40 శాతం తక్కువ వ్యయం అవుతుందన్నారు. టెలివిజన్ పరికరాలు, ఎయిర్ క్రాఫ్ట్ ఇంజన్ల తయారీలోనూ ముందున్నామని, భారత్‌లో తయారీ రంగంలో ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఏపిలో తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయన ఆసక్తి కనబరిచారు. బస్సులు, హెలికాప్టర్ల తయారీలో అగ్రగామిగా ఉన్నామని, ఇటీవలే కెఎ 226టి మోడల్ హెలికాప్టర్ తయారీపై భారత్ ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని డిమిత్రి గుర్తు చేశారు. ఐటి సహకారంతో రాష్ట్రంలో అమలవుతున్న ఇ పాలనపై అధ్యయనం చేసేందుకు ఈ ఏడాది చివర్లో రాష్ట్రానికి రానున్నట్లు చెప్పారు. ఈ భేటీలో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ బష్కోరొస్తాన్ జనరల్ డైరెక్టర్ అర్టిమ్ కిరీవ్ కూడా పాల్గొన్నారు.

# పచ్చదనం పరిమళించింది



**'మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి' అంటూ ప్రభుత్వం పదే పదే చేస్తున్న ప్రకటనలతో ఆశించిన ఫలితాలు ఒనగూరడం లేదు. రహదారుల కిరువైపుల చెట్లు నాటమంటున్న మాటలూ చెవికెక్కడంలేదు. తాడికొండ మండలం లాం గ్రామం వద్ద ప్రధాన రహదారికిరువైపుల పచ్చని చెట్లను చూసైనా పచ్చదనంకు తోడ్పాటునిస్తారా..?**

– రాజధాని ప్రతినిధి, (తుళ్లూరు)

## దేశానికే మకుటం

# 'అగ్నిపుత్రి' టెస్సీ థామస్

ఆమె



రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటూ...

రోజుకు 12గంటలకుపైగా పనిచేసే ఆమె నైజం 'అగ్నిపుత్రి'గా, 'మిసైల్ మహిళ'గా బిరుదులకు సార్ధకత చేకూర్చింది. మనజాతికి గర్వకారణంగా నిరంతర దీక్షతో లక్ష్యాన్ని సాధించడంలో ఆమెకు ఆమే సాటి. భారత్‌లో క్షిపణి ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన తొలి మహిళా శాస్త్రవేత్తగా కీర్తి గడించారు. నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు. భారత్‌కు అత్యంత ఆధునిక ఆయుధాలను అందిచడంలో కేంద్రబిందువైన డిఆర్‌డిఎల్‌లో టెస్సీ మిసైల్ ప్రాజెక్టు ఫస్ట్ లేడీ బాస్‌గా నిలిచిన ఆదర్శ మహిళ.



తల్లి , కుమారునితో టెస్సీథామస్

అంతరిక్ష పరిశోధనలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థాయికి చేర్చడంలో డాక్టర్ టెస్సీ థామస్ పాత్ర మరువలేనిది. భారత్ అమ్ములపొదిలో ఉన్న అగ్ని క్షిపణుల గురించి అందరికీ తెలుసు. ఈ అగ్ని క్షిపణుల ఆవిష్కరణల వెనుక ఉన్న ప్రధానపాత్ర టెస్సీదే. ప్రతి విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందనే మన జాతి నానుడిని నిజం చేశారు టెస్సీ. మిసైల్ ప్రాజెక్టుకు ఫస్ట్ లేడీ బాస్‌గా నిలిచారు. ఏ రంగంలో అయినా స్త్రీలు ప్రధానపాత్ర పోషిస్తున్నారు. కార్యసిద్ధికి సంకల్పబలం, ఆత్మవిశ్వాసం ఉంటే విజయానికి అవధులు ఉండవని నిరూపించారు టెస్సీ. చిన్ననాటి నుంచే వైజ్ఞానిక రంగంలో ఉన్న అవకాశాల గురించి తల్లి చెపుతుంటే ఆకళింపు చేసుకునేవారు. ఆమెకుచిన్నతనం నుంచే రాకెట్ సైన్స్‌పై ఆసక్తి కలిగించింది తల్లే. కేరళ రాష్ట్రంలోని అలెప్పీకి చెందిన థామస్‌కు రాడార్, క్షిపణి పరిజ్ఞానంపై ఉన్న ఇష్టమే క్షిపణి రూపకల్పనకు దోహదంచేసింది. ఆదివారాలతో సహా రోజుకు 12గంటలు పనిచేసారు. మన దేశంలో మిసైల్ ప్రాజెక్ట్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్న తొలి మహిళా శాస్త్రవేత్త టెస్సీ థామస్. ప్రపంచ దేశాల సరసన భారత్‌ను సగర్వంగా నిలిచేట్లు చేసిన టెస్సీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా 3,000కిమీ రేంజ్ అగ్ని–3కి ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేసి 2011లో విజయం సాధించారు. అగ్ని–5కి కూడా డైరెక్టర్‌గా పనిచేసి 2012లో విజయం సాధించారు. అగ్ని–5క్షిపణి సాంకేతికంగా చాలా అధునాతనమైనది. ఇది ఒకేసారి 1000కేజీల అణు ఆయుధాలను 5000కిమీ మోయగలదు. లక్ష్యాలనుగురి తప్పకుండా గుర్తించడంతో పాటు చేదించగలదు. శత్రుదేశాల గూఢచార ఉపగ్రహాలను వాటి కక్ష్యలలోనే చేదించగలదు. వీటి ప్రయోగించిన తరువాత తిరిగి వెనక్కు తీసుకోవడానికి వీలు కలగదు. అందుకే వీటి ప్రయోగానికి ప్రధానమంత్రి ఆమోదం తప్పనిసరిగా అవసరం. డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం తన ప్రధాన గురువని, తనకు ఆదర్శప్రాయమని గర్వంగా చెపుతారు టెస్సీ. అగ్ని మిసైల్ రూపకల్పనకు తనకు ఎంతో సాయపడ్డారని చెపుతారు.

### వ్యక్తిగత జీవితం

టెస్సీ థామస్ 1963లో ఏప్రిల్‌లో కేరళలోని అలెప్పీలో జన్మించారు. డిగ్రీవరకు అలెప్పీలో చదువు కొనసాగించిన టెస్సీ త్రిచూర్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ చదివి పూణేలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో మిసైల్ టెక్నాలజీలో ఎంటెక్ పూర్తి చేశారు. తండ్రి ఐఎఫ్ఎస్ ఆఫీసర్. తల్లి గృహిణి. బాల్యంనుంచే తనకు లెక్కలు, సైన్స్ ఇష్టమైన సబ్జెక్టులనీ తాను రాణించడానికి ప్రధానకారణం సైన్సుపట్ల తన ఇష్టమేనని అంటారు. ఇక్కడే క్లాస్‌మేట్ సరోజ్‌కుమార్‌ని ఇష్టపడి పెళ్లిచేసుకున్నారు. ఆమె భర్త ఇండియన్ నేవీలో కమాండర్‌గా పనిచేస్తున్నారు. సంగీతమన్నా, పాటలన్నా టెస్సీకి ఎంతో మక్కువ. వృత్తిమీద ఉన్న అపారమైన అభిమానంతో తన కుమారునికి మన దేశం రూపొందించిన యుద్ధ విమానం 'తేజాస్' పేరుపెట్టుకుని సైన్స్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. తల్లిగా,గృహిణిగా, దేశానికే గర్వకారణమైన శాస్త్రవేత్తగా టెస్సీ స్త్రీ లోకానికి ఆదర్శప్రాయం. ఈ తరానికి ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలుస్తున్నారు. టెస్సీథామస్.

### అవార్డుల పరంపర



- టెస్సీ థామస్‌కు మిస్సైల్ టెక్నాలజీలో చేసిన కృషికి లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ అవార్డు.
- 2009లో 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్' గా 'ఇండియా టుడే' పత్రిక ఎంపి
- 2014 సంవత్సరానికిగాను భారత రక్షణ పరిశోధన, అబివృద్ధి సంస్థ (డిఆర్‌డిఓ) అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లేబొరేటరీ డైరెక్టర్ టెస్సీ. ఇస్రో అడ్వాన్స్‌డ్ డేటా ప్రాసెసింగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ గీతా వరదన్ ఇద్దరికి కలిపి నాయుడమ్మ అవార్డు.
- తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ సత్కరించింది.

## వడ్డమానులో వరదనీటి నిల్వ ప్రయోజనకరం

**ప్రభుత్వానికి జల వనరుల శాఖ నిపుణుల సూచన**



వడ్డమాను చెరువు ఇదే. (ఫైల్)

**రాజధాని,ప్రతినిధి– తుళ్ళూరు :** రాజధాని అమరావతి నగరానికి తాగునీటిని అందించడంతో పాటు వరద ముప్పును తొలగించేందుకు చేపట్టే కొండవీటి వాగు నీటి పంపింగ్ వల్ల ప్రయోజనం చేకూరాలంటే రాజధాని ప్రాంతం తుళ్ళూరు మండలంలోని వడ్డమానులో నీటి నిల్వ విధానాన్ని అమలు చేయాలని జలవనరుల శాఖ నిపుణులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.రాజధాని ప్రాంతంలోని తాడికొండ, మంగళగిరి నియోజకవర్గ పరిధిలో కొండవీటి వాగు ముంపు వల్ల సుమారు 13,500 ఎకరాల పంట పొలాలు నీట మునుగుతుంటాయి.రాజధాని నిర్మాణ నేపథ్యంలో ప్రభుత్వం కొండవీటి వాగు ముంపును తొలగించేందుకు అవసరమైన కార్యచరణ చేపట్టింది. తాడికొండ మండలం లాం, మంగళగిరి మండలంలోని నీరుకొండ, కృష్టాయపాలెం వద్ద సబ్‌మెర్సిబుల్ పంపులను ఏర్పాటు చేసి నీటిని పంపిణీ చేసి కృష్ణానదీలోనికి పంపాలని ప్రభుత్వం భావించింది.అయితే వడ్డమానులో వరద నీటిని నిల్వ చేయడం వల్ల రాజధాని ప్రాంత ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు వరద ముంపును కూడా నివారించవచ్చునని జలవనరుల శాఖ నిపుణులు పేర్కొంటున్నారు.వడ్డమానులో 100 ఎకరాలకు పైగా చెరువు విస్తరించి ఉంది. ఈ చెరువును కొండవీటి వాగు వరద నీటిని నింపేందుకు అనువుగా ఉంటుందని వారు భావిస్తున్నారు.రాజధాని ప్రాంతంలో రక్షిత మంచినీటి పథకాలు ఉన్నప్పటికి వాటి సామర్థ్యం సన్నగిల్లడంతో ప్రజల దాహార్తి తీరడంలేదు.వడ్డమానులో వరదనీటిని నిల్వ చేసి మంచినీటి అవసరాలు తీర్చేందుకు వినియోగిస్తే రాజధాని ప్రాంత ప్రజలకు అదనపు ప్రయోజనాలు ఒనగూరుతాయన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది.

## 22 నుంచి ఏపీటీఎఫ్ విద్యా, వైజ్ఞానిక మహాసభలు

**రాజధాని,(మాచర్లరూరల్) :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీ ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర 18వ విద్య, వైజ్ఞానిక మహాసభలు ఈనెల 22, 23, 24 తేదీలలో గుంటూరులో జరుగనున్నట్లు జిల్లా కార్యదర్శి వీవీ రవికుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ మహాసభలలో విద్య కార్పోరేటీకరణ–సమాజంపై ప్రభావం అనే అంశంపై విద్యా సదస్సులు, వైజ్ఞానిక ప్రదర్శన, కవితా గోష్ఠి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. సభల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు, విద్యావేత్తలు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

## 22,23 తేదీల్లో జాబ్ మేళా

**రాజధాని,(నాదెండ్ల) :** మండలంలోని గణపవరం సీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 22,23 తేదీల్లో భారీ జాబ్ మేళాను వికాస, స్వర్ణాంధ్ర ఫౌండేషన్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ తెలిపారు. ఈ మేరకు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ వీఎన్‌రావు, మేనేజర్ కే లచ్చారావులతో కూడిన బృందం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పేర్ని వీరనారాయణ మాట్లాడుతూ సుమారు 10 వేల మంది విద్యార్థులు హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు దరఖాస్తుల పంపిణీ, 14 నుంచి 17 వరకు దరఖాస్తుల స్వీకరణ, 18, 19, 20 తేదీల్లో అభ్యర్థులకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు.22, 23 తేదీల్లోఇంటర్వ్యూలు నిర్వహిస్తామని వెల్లడించారు. మొదటి రోజు చిలకలూరిపేట నియోజకవర్గ, రెండో రోజు జిల్లా స్థాయి విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ వీఎన్‌రావు మాట్లాడుతూ నన్నయ్య విశ్వవిద్యాలయం పరిధిలోని 450 కళాశాలలతో జాబ్ మేళా నిర్వహించేందుకు కలెక్టర్ తమ సంస్థకు వికాస సంస్థకు ఒప్పందం కుదిర్చినట్లు తెలిపారు. సీఆర్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు చుండి విజయసారథి మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసతి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం కళాశాలలోని తరగతి గదులను, వసతి సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యాదూసింగ్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, ఎంబీఏ హెచ్‌వోడీ అస్తా శర్మ, ఫౌండేషన్ సభ్యులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లంక భూములపై స్పష్టత ఎప్పటికో...!

### కృష్ణా తీరంలో ఉత్కంఠ

**రాజధాని,ప్రతినిధి– తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ తీర ప్రాంత గ్రామాలలో లంక భూముల వ్యవహారం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ప్రభుత్వం ఈ భూముల విషయమై స్పష్టత ఇవ్వకపోవడం గందరగోళానికి తావిస్తోంది.రాజధానిలో భూ సమీకరణ ప్రక్రియ ప్రారంభమై ఏడాదిన్నర పైగా గడిచినప్పటికి లంక భూముల విషయమై నెలకొన్న అయోమయానికి ప్రభుత్వం ఫుల్‌స్టాఫ్ పెట్టలేకపోయింది.సర్వేలు చేస్తున్నామంటూ కాలయాపన చేస్తుందని అంక భూముల సాగుదారులు వాపోతున్నారు.భూ సమీకరణ ద్వారా భూముల తీసుకున్న ప్రభుత్వం పట్టాభూములకు రెండో ఏడాది కూడా కౌలు చెక్కులు చెల్లిస్తోంది.కాని లంక భూములను ఇప్పటి వరకు ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వం సమీకరించక పోవడం ఉత్కంఠ రేపుతోంది. అసలు ల్యాండ్ పూలింగ్ ద్వారా లంక భూములను ప్రభుత్వం సమీకరిస్తుందా లేదా అన్నది.తెలియడం లేదని లంక వాసులు అంటున్నారు.ఆరు గ్రామాల పరిధిలో 13 లంకలు ఉండగా 2284 ఎకరాలు లంక భూములు ఉన్నట్లు రెవెన్యూ రికార్డులను బట్టి తెలుస్తోంది.వెంకటపాలెంలో 256.85 ఎకరాలు, లింగాయపాలెంలో 153.06, ఉద్దండరాయిని పాలెంలో 237.32, రాయపూడిలో 1096.72,మందడంలో 252.72 ఎకరాలతో పాటు తాడేపల్లి మండలంలోని ఉండవల్లిలో 287.35 ఎకరాలు కృష్ణానదిలో లంక భూములు విస్తరించి ఉన్నాయి. ఈ భూములు పట్టా, అసైన్డ్, మిగులు, శివాయి జమేదారు భూములు, ప్రభుత్వ లంక భూములుగా ఉన్నాయి.ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేసిన లంక భూములపై సాగు దారులకు ఎలాంటి హక్కులు కల్పించలేదు. దీంతో పేదలైన దళితులు పసుపు,కంద,అరటి,చెరకు తదితర పంటలను సాగు చేసుకుంటూ పడవల ద్వారా పంట ఉత్పత్తులను రవాణా చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.1990 నుంచి ఇప్పటివరకు 2 సార్లు లంకలు ముంపుకు గురయ్యాయని లంక వాసులు చెబుతున్నారు. ఈ భూముల వ్యవహారంలో ప్రభుత్వం ఇప్పటి వరకు మౌనం వహించింది.లంక భూములను కూడా ల్యాండ్ పూలింగ్‌లో తీసుకోమని సాగుదారులు కోరుతున్నప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన వ్యక్తం కావడంలేదన్న మాటలు వినబడుతున్నాయి.పంటలు యధావిధిగా సాగు చేసుకోండి... ల్యాండ్ పూలింగ్‌లో భూములు తీసుకునేటప్పుడు ప్యాకేజి ఇచ్చి తగు న్యాయం చేస్తామని చెబుతూ వచ్చిన ప్రభుత్వం ఏళ్ళు గడుసున్నా స్పష్టతను ఇవ్వకపోవడం ఆందోళనకు గురి చేస్తోందని సాగుదారులు చెబుతున్నారు.సాగు దారులలో అత్యధికులుగా ఉన్న దళితులను ప్రలోబ పెట్టి కారుచౌకగా లంక భూములను ఇప్పటికే రియల్టర్లు చేజిక్కించుకున్నారని,ప్రభుత్వానికి తెలిసిన తెలియనట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇప్పటికే సగానికి పైగా భూములు కొనుగోలు దారుల చేతుల్లోకి వెళ్ళినట్లు



రాయపూడి పెదలంకలో సాగవుతున్న అరటి (ఫైల్)

చెబుతున్నారు.లంక భూముల విషయమై ప్రభుత్వం స్పష్టత నివ్వకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లంక భూముల సర్వే కూడ తప్పులతడకగా ఉందని, భూములు విస్తీర్ణాన్ని తగ్గించి నమోదు చేశారని సాగు దారులైన దళితులు మండిపడుతున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రీసర్వే జరిపి సక్రమంగా లంక భూముల జాబీతాలను తయారు చేయడంతో పాటు,ఈ భూముల విషయమై సత్వరమే స్పష్టత నివ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

#### చిలికి చిలికి గాలి వానగా 'అసైన్డ్ ' భూముల వ్యవహారం

రాజధాని ప్రాంతంలో అసైన్డ్ భూముల వ్యవహారం చిలికి చిలికి గాలి వానగా మారే సూచనలు కానవస్తున్నాయి. ఈ భూముల విషయమై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాన్ని ఇప్పటి వరకు ప్రకటించక పోవడం గందరగోళానికి గురిచేస్తోంది. రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాలలో సుమారు 2100 ఎకరాలు అసైన్డ్ భూములున్నట్లు సమాచారం. ప్రభుత్వం అసైన్డ్ భూములను రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించినప్పటికి నేటి వరకు సాగుదారులకు కౌలు చెక్కులు పంపిణీ కాలేదు.అసైన్డ్ ల్యాండ్ యాక్ట్ ప్రకారం అసైన్డ్ భూములు క్రయ విక్రయాలు చెల్లవన్న కారణంతో ప్రభుత్వం సాగుదారులకు కౌలు చెక్కులను అందించలేదు.2,500 ఫించను ఇవ్వమంటే మీకు అసైన్డ్ భూమి ఉందంటూ అధికారులు ఫించను సైతం నిరాకరించారు.దీంతో కౌలు చెక్కులు రాక, ఫించను అందక సాగుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల స్థానిక యం.ఎల్.ఏ. తెనాలి శ్రావణ్ కుమార్ తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూముల సాగుదారులతో సమావేశం జరిపారు.కొనుగోలు చేసిన అసైన్డ్ భూముల విషయమై ప్రభుత్వం నిర్ణయం వెలువడేంత వరకు అసైన్డ్ కొనుగోలుదారులకు రూ.2,500/– ఫించను అందించాలని సీఆర్‌డీఏ అధికారులకు సూచించారు.అయినప్పటికి ఆ దిశగా అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఈ నేపథ్యంలో తాళ్ళాయపాలెం గ్రామానికి చెందిన అసైన్డ్ సాగుదారులు పుష్కరాల సందర్భంగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణాన్ని బుధవారం అడ్డుకున్నారు.అసైన్డ్ భూముల వ్యవహారం తేల్చాకనే రోడ్డు నిర్మించుకోవాలని పట్టుబట్టారు.దీంతో ఈ వ్యవహారంపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందోనన్న ఉత్కంఠ రాజధాని ప్రాంతంలో నెలకొంది.


## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

**దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్**
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

**ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్**
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

**వివాహ బంధం**
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

**REALESTATE**

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

**రేమండ్ టైలర్స్**
మెయిన్ బజారు, తుళ్ళూరు

**చంద్రిక ట్రేడర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

**కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్**
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935


## మానవాళికి బ్రాహ్మణులు చేసిన మహోపకారాలు

విశాఖపట్నంలో సమాజానికి బ్రాహ్మణులు చేసిన మేలేమిటని కొందరు సవాలు చేశారు. బ్రాహ్మణులేంచేశారో గమనిద్దాం. పాణిని సంస్కృత వ్యాకరణం వ్రాశాడు. ఆయన వ్రాసిన పద్ధతిలో కొన్ని భాషలకు వ్యాకరణాలు వ్రాశారని తెలుస్తోంది. కణాద మహర్షి వైశేషిక తర్కశాస్త్రం రచించాడు. దానిలో ప్రపంచం పరమాణువులతో నిర్మించేబడిందని తెలిపాడు. గౌతముడు వ్యవసాయం చేసి కరువుతో బాధపడే వారికి అన్నం పెట్టాడు. ఆయన కార్యకారణ భావాన్ని, పదార్ధ లక్షణాలను తెలిపే న్యాయశాస్త్రం రచించాడు. పతంజలి యోగసూత్రాలు వ్రాసి ఆరోగ్యం పొందడానికి దారిచూపాడు. చరకుడు ఆయుర్వేదం ద్వారా జనం ఆరోగ్య రక్షణకు బాట ఏర్పరిచాడు. సుశ్రూతుడు శస్త్రచికిత్స ద్వారా ఆరోగ్య రక్షణకు ప్రయత్నించాడు. ధన్వంతరి ఆయుర్వేద మూల పురుషుడు, అగ్నివేశుడు వైద్య గ్రంథకర్త, అష్టాంగ హృదయకర్త వాగ్భేటుడు, అత్రి, భరద్వాజుడు, ఆత్రేయుడు, గౌతముడు మొదలైనవారు ఆయుర్వేద ప్రవర్తకులు.

ఆంగ్లేయ వైద్యము భారతదేశంలో ప్రవేశించడానికి పూర్వం ఈ ఆయుర్వేదమే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడింది గదా! అత్రిముని 'అందరు సుఖంగా ఉండాలి, అందరూ ఆరోగ్యంతో ఉండాలి అందరూ శుభం పొందాలి. ఒక్కరు కూడా దుఃఖం పొందకూడదు అని బోధించాడు. దానికనుగుణంగా ఆయన భార్య అనసూయ కరవుకాలంలో పంట పండించి అందరికీ అన్నదానం చేసింది. యాస్కుడు పదాల వ్యుత్పత్తిని తెలిపే నిరుక్తం రచించాడు. ఆర్యభటుడు ఖగోళానికి చెందిన అనేక విషయాలు తెలిపాడు. భూమి తిరుగుతుందని చెప్పిన శాస్త్రవేత్త ఆయన. భాస్కరుడు లీలావతీ గణిత శాస్త్రాన్ని రచించారు. చాణక్యుడు అర్థశాస్త్రం రచించాడు. ఆ జ్ఞానంతో మౌర్య చంద్రగుప్తుని ప్రభువుగా చేశాడు. మహామంత్రి తిమ్మరుసు విజయనగర సామ్రాజ్యానికి చేసిన సేవలు ప్రసిద్ధాలు. ఇక లోకానికి ఆనందాన్ని కల్గించే కావ్యాలు, నాటకాలు, కృతులు రచించిన మహానుభావులు సంస్కృతంలోను, దేశ భాషలలోను వందల సంఖ్యలో ఉన్నారు. ధ్వని మార్గాన్ని కనుగొన్న ఆనందవర్ధనుడు, ఔచిత్య విచార చర్చ చేసిన క్షేమేంద్రుడు, అభిజ్ఞాన శాకుంతలం రచించిన కాళిదాసు, నాట్యశాస్త్రాన్ని రచించిన భరతుడు, నీతిశాస్త్రం రచించిన శుక్రుడు, కామశాస్త్రాన్ని రచించిన వాత్స్యాయనుడు, పంచతంత్రం ద్వారా నీతి బోధ చేసిన విష్ణుశర్మ వీరందరూ బ్రాహ్మణులే కదా !

కృషి పద్ధతిని రచించినవాడు పరాశరుడు. సధన్వోపాధ్యాయుడు ధనుర్వేద గురువులలో ఒకడు. కృష్ణమాచార్యుడు, ధనుర్విద్యా విలాసమునకు రచయిత. సంగీత రత్నాకరాన్నిరచించినవాడు శార్ఙధర దేవుడు. రుద్రభట్టు స్వర నిర్ణయం రచించాడు. శిల్ప శాస్త్రం గర్గపరాశరుల వలన విశ్వకర్మకు లభించింది. నీలకంఠ భట్టు, విశ్వనాథ దేవుడు, నరహరిభట్టు, విశ్వనాథ ద్వివేది, శిల్పశాస్త్ర గ్రంథాలను వ్రాశారు. మనసార ముని రచించినది మానసారం. ఇది గృహనిర్మాణ విషయాలనేకం తెల్పింది. ఇక తెలుగులో నన్నయభట్టు మొదలయిన కవుల గురించి తెలిపితే అదో పెద్ద గ్రంథమవుతుంది. ఇవన్నీ సమాజానికి మేలు కలిగించేవి కావా? రూపాయి చేతితో తాకకుండా సాధన చేసి ఏ మతం ద్వారానైనా పరతత్త్వాన్ని పొందుతారని నిరూపించి, విశ్వమత ప్రవక్త వివేకానందుని తయారుచేసిన రామకృష్ణ పరమహంస, అమెరికాలో యోగమార్గం ప్రచారం చేసిన పరమహంస యోగానంద, భారతదేశంలో యోగ గంగను ప్రవహింపచేసిన రామ్‌లాల్ ప్రభూజీ బ్రాహ్మణులే. గడచిన శతాబ్దాలలో సంఘ సంస్కర్త, మహారచయిత, కవి కందుకూరి వీరేశలింగం పంతులు తన సర్వస్వంత దేశం కోసం సమర్పించిన టంగుటూరి ప్రకాశం పంతులు, వావిలాల గోపాలకృష్ణయ్య, శాస్త్రవిజ్ఞాన ప్రచారకులు కొమర్రాజు లక్ష్మణరావు పంతులు, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, గొప్ప ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్ప ఆయుర్వే వైద్యులు. బహుగ్రంథకర్త. పండిత గోపాలాచార్యులు ఇలా ఎందరి పేర్లయినా చెప్పవచ్చు. ప్రతి రంగంలో వారి కృషి తరువాతి వారికి మార్గదర్శకంగా ఉండేలా చేసిన వారెందరో!

ఆధునికులలో గేయ కవులలో గురజాడ, శ్రీశ్రీ, ఆరుద్ర, సాంప్రదాయక కవులలో కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్య ఇలా ఎందరినో పేర్కొనవచ్చు. భారతదేశంలో ఏ పార్టీకి మెజార్టీరాని పరిస్థితిలో ప్రతిపక్షాల మద్ధతు కూడగట్టి అయిదు సంవత్సరాలు మధ్యలో ఎన్నికలు రాకుండా నెట్టుకుని వచ్చిన పి.వి.నరసింహారావు. ఇలా ప్రతి రంగంలోనూ సమాజానికి మేలుచేసిన బ్రాహ్మణులనెందరినైనా చెప్పవచ్చు. పత్రికారంగంలో ముట్నూరి కృష్ణారావు, భావరాజు నరసింహారావు మొదలైనవారు అంకితభావంతో పనిచేసినవారే. మచిలీపట్నంలో ముట్నూరి కృష్ణారావు, డాక్టర్ పట్టాభి సీతారామయ్య, కోపల్లె హనుమంతరావు, ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్తు నెలకొల్పి, ఒకప్రక్క స్వాతంత్ర్యోద్యమ కృషి కొనసాగిస్తూ జాతీయ విద్యావ్యాప్తికి కృషిచేశారు. ఈ ఊరిలో రాంజీ పంతులు హరిజనులలో విద్యావ్యాప్తికి అంకితమయ్యారు. ఆయన స్థాపించిన పాఠశాల ఇప్పటికీ నడుస్తున్నది. ఇంతెందుకు ? లోకమాన్య బాలగంగాధర్‌తిలక్, మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ ఆశయాలకు అంకితమయిన భూదానోద్యమం నిర్వహించిన తపస్వి వినోభాభావే, ఆ కాలంలోనే బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నెలకొల్పిన మదనమోహన మాలవ్యా బ్రాహ్మణులే కదా! వీరందరు సమాజానికి చేసిన మేలు చాలదంటారా? ఇంతకంటే ఈ విమర్శకుల వర్గం సమాజానికి చేసిన అధికమైన మేలు ఏమిటి ?

పూర్వం చేశారు కాని ఇప్పుడే చేస్తున్నారని ప్రశ్నించవచ్చు. ఇప్పుడు బ్రాహ్మణులు జీవన పోరాటంలో ఉన్నారు. కాబట్టి ఎలాగో శ్రమపడి ఏదో దేశానికి వెళ్ళి తన చాకచక్యం, కృషి పట్టుదలతో జీవిస్తున్నాడు. అలా వెళ్ళలేనివారు బ్రతుకుబండి భారంగా ఈడుస్తున్నారు. మేధావి, సంపన్నుడు ఎలాగో జీవిస్తాడు. సామాన్యుని మాటేమిటి ? పూర్వం ధర్మం, నీతి, దయ, అహింస వంటి సుగుణాలను అలవరచిన కాలంలో స్వాతంత్ర్య సంపాదనమో, సామ్యవాదమో పరమధర్మమని భావించి ఎందరో యువకులు తమ సర్వస్వం వెచ్చించి దానికి అంకితమయ్యారు. సంపన్నులు కొందరయినా తమ డబ్బు గుడికో, బడికో ఇచ్చి చెరువో నుయ్యో తవ్వించి జన్మ ధన్యమయిందనుకునేవారు. తమ డబ్బుతో పేదలకు సాయం చెయ్యడంవల్ల పేదలకు వారిపై గౌరవం ఉండేది. దాతలకు పుణ్యం, భగవదనుగ్రహం లభిస్తాయనే తృప్తి ఉండేది. ఇప్పుడు పాప, పుణ్య విశ్వాసాలు తొలగిపోతున్నాయి. గుడులకు వెళ్ళినా కోరికలు తీరడానికి తప్ప, భగవదనుగ్రహం కోసం అనే పద్ధతి తగ్గింది.

ఇప్పుడు అకారణంగా బ్రాహ్మణులు సోమరులని, వీరి కులం ఉత్పత్తికి సంబంధించినది కాదని, వారు పేదవారైనా సహకరించవద్దని ప్రచారం చేస్తే బాధ, ద్వేషం కలగడం తప్ప, దానివల్ల సమసమాజం రాదు. పూర్వం గురుస్థానాల్లో ఉన్న వర్గం ధర్మం చెబితే సమాజం పాటించేది ఇప్పుడు తల్లిదండ్రులనే అనాధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు. రామాయణ, భారతాలు చదివితే మనోనిగ్రహం, ఇంద్రియనిగ్రహం, శౌచం, ఓరిమి, జ్ఞానం, సత్యం పలకం, పరిశుద్ధత, అహింస, దయ, దొంగతనం చేయకపోవడం ఇలాంటి సుగుణాలు అలవర్చుకోవాలని తెలుస్తాయి. అందువల్ల జనహితం కోరేవారు విశాల హృదయంతో సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలి. అంతేకాని ఒక కులాన్నో వర్గాన్నో నిందిస్తే జరిగే పనా ఇది.

– డాక్టర్ చిర్రావూరి శివరామకృష్ణశర్మ
సెల్ : 9963455584

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు జూలై 17- 23

**మేషరాశి :** అనేక మానసిక టెంక్షన్స్ ప్రతి విషయం నిదానంగా పనులు పూర్తి అవటం. కొన్ని సంసదర్భములలో అసంతృప్తి అకర్షణ, శ్రమకు తగ్గ గుర్తింపు లేకపోవును. ఇంటి సమస్యలు జీవనపోరాటం విద్యార్థులు అతిగా శ్రమించవలసి వచ్చును. అదృష్టారీత్య లాటరీ యోగంలో కొంత ఓదార్పు ప్రేమ,వివాహం, శుభ దర్శకాలకు అవకాశం.

**వృషభరాశి :** వివాహ ప్రయత్నాలు కొనసాగుట అనుకోకుండా పెళ్ళి, పబ్లిక్ రిలేషన్ వల్ల అనుకూలతలు తల్లి, తండ్రి, సంతానం కొంత అనుకూలతలు బావులకు మెండితనం పట్టుదల అనాలోచితం ప్రవర్తనం సన్యాస యోగంలో రాణి యోగం పబ్లిక్ రిలేషన్ వల్ల అనేక మానసిక టెంక్షన్స్ శారీరక నరాల బలహీనం ఆస్తులు విషయంలో చికాకులు.

**మిధునరాశి :** ప్రేమ, వివాహ, ధైర్యసాహసాలు ప్రకటించుట మంచి నిర్ణాయాలు లేక పోవటం వల్ల అన్ని విషయాలలో వ్యతిరేకతలు అవమానభంగములు జీవితం ముందు మీద పాన్పు అన్నట్లు ఉంటుంది. బహిర్గత: అంతర్గిత: దోషం చాలా జాగ్రత్తగా ఆచితూచి అడుగులు వేయుట మంచిది టు డిగ్రీ ఈక్వెన్స్ పోజిషన్ ఇన్ ది లైఫ్ మూమెంట్స్.

**కర్కాటక రాశి:** సర్వసుఖసౌఖ్యాలు అనుభవించుట పబ్లిక్ రిలేషన్స్ బాగుంటుంది.మానసిక టెంక్షన్స్‌లో వివాహాది శుభకార్యములు నెరవేరును. మహారాణియోగం అంతర్గత: ఉదరం.నరాలు బలహీనం శారీరక దోషం జల సంబందరోగంలు భయం అనాలోచిత నిర్ణయాలు కుటుంబసమస్యలు భార్య, భర్తలకు దోషం చాలా జాగ్రత్తలు తీసుకొనుట మంచిది.

**సింహరాశి:** శారీరక, మానసిక,వాక్, కుటుంబ, ధైర్యసాహసాలు లోపించుట సంసారసౌఖ్యం లోపం అన్న ఉన్న అనుభవించలేని స్థితి నరాల బలహీనం, శరీరం, శత్రువుల చేతిలో ఇరుగున్నట్ల భార్య భర్తలకు కుటుంబ వ్యవస్థలలో అందరుకు శారీరక మానసిక బాదలు వెంటాడును. ఆస్తిపాస్తులు, అన్నదమ్ములు, బందుమిత్రులు, చికాకులు అలసిపోవును.

**కన్యరాశి:** ఆత్మశక్తితో ప్రతివిషయంలో జీవనపోరాటం సంసారం, జీవితం, బిడ్డలు, ఆస్తులు ప్రతి విషయంలో ప్రతి ఒక్కరితో 100% అనుభవాలు పొందుతారు. భవిష్యత్ చెప్పగల సమర్థతని తెలుసుకుంటారు. మొత్తం మీద పోయింది దక్కింది అందరి అనుకూలతలు పొందుతారు. బ్రతుకు జీవుడా అమ్మయా అనుకుంటారు.

**తులారాశి :** సర్వ విధాలుగా లాభము పబ్లిక్ రిలేషన్ వృత్తి, వ్యాపార, ఉద్యోగంలందు అనుకూలతలు అంతర్గత: ప్రేమ, వివాహం, దాంపత్యం సౌఖ్యం, కోరికలు సంతానం విషయంలో చికాకులు అప్త,అవమానభంగంలు వెంటాడును స్త్రీలకు నవగ్రహదోషం శాంతులు చేసుకొనుట, కష్టములు ఎదుర్కొంటారు.

**వృశ్చికరాశి :** వివాహాది శుభకార్యములు వల్ల లాభం అంతర్గత: ఆందోళనలు. అన్ని రకముల చికాకులులలో సర్వకార్యములు నెరవేరును. అంతర్గత: రోగాలు బలహీనతలు ఉండవచ్చును. కుటుంబ సమస్యలు బందు, మిత్ర, సోదర, సోదరీమణులు ఆస్తిపాస్తులు గవర్నమెంటు వల్ల అందరు సర్వం కోల్పోయినట్లు ,జీవించుట అనాలోచితంగా ఉండును.

**ధనస్సురాశి :** వాక్, ధన, కుటుంబ, సంతానం, ఆస్తిపాస్తులు వృత్తి వ్యవహారాలు స్తంభించిపోవుట జీవితం మీద విపుడు లేని భయాందోళనలు వెంటాడును.గవర్నమెంటు పబ్లిక్ రిలేషన్ వల్ల అంతా నష్టము రావచ్చు అంతర్గత: బహిర్గత: భావాలు బలహీనంగా వెంటాడును. బ్రతకటం తప్ప అంతా డొల్లలాగా కన్పించును.

**మకరరాశి :** వాక్ పటిమతో మాయోపవేషాలతో ధారణతో తెలివితేటలుగా ప్రతి కార్యములు సాధించుకొనుట స్త్రీల యోగా అదృష్టంతో సర్వం కోల్పోవకుండా అడ్డుకట్టవేయుట అనేక టెంక్షన్స్‌తో బ్రతికామురా జీవుడా అనుకొంటారు. స్త్రీలు మహారాణి యోగం, స్త్రీ సంతానం చికాకులు ఉండవచ్చును.

**కుంభరాశి:** అనేక టెంక్షన్స్, వృత్తి వ్యవహారాలు మందకోడిగా పనులు అగును ఎంతకష్టపడిన గుర్తింపు లేకపోవుట సన్యాసయోగంలో రాజు/రాణి యోగం అప్త అవమాన భంగములు పబ్లిక్ రిలేషన్స్ జాగ్రత్తగా వ్యవహరించుట ఆరోగ్య విషయాల్లో కూడా జాగ్రత్తలు పాటించుట మంచిది.

**మీనరాశి :** సంతాన విషయంలో వివాహాది శుభకార్యాలు నెరవేరుట సర్వసుఖబోగం, సంతానం, ఆస్తిపాస్తులు, ఐశ్వర్యం కలిసివచ్చు స్త్రీల వల్ల సర్వ విధాలుగా లాభాలు పొందుట అందరి వల్ల అందరికి శుభ, లాభ, దర్మ,దైవదాన క్రియలు చేయుదురు. అంతర్గత: నోటి మాట చలామణితో సర్వకార్యాలు చేయుదురు.అన్ని విధానాలుగా లాభాలు పొందుతారు.

# ఆరోగ్యం

# శరీరం లోపల పరిశుభ్రమైతే ఎలా ఉంటుంది?

జంతువులు పైకి అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ వాటి లోపలి శరీరం మాత్రం చాలా పరిశుభ్రంగా ఉంటుంది. చివరకు మాంసాహారాన్ని తిని జీవించే జీవుల శరీరంము అంతే. అదే మనిషి శరీరమైతే పైకి చాలా శుభ్రముగా, మంచి వాసనతో ఉన్నప్పటికీ లోపలి శరీరం మాత్రం, భూమి మీద ఏ జంతువు శరీరంలో లేనంత అపరిశుభ్రత ఉంటుంది. చివరకు మాంసాహారాన్ని తిని జీవించే జీవుల శరీరము అంతే. అదే మనిషి శరీరమైతే పైకి చాలా శుభ్రముగా, మంచి వాసనతో ఉన్నప్పటికీ లోపలి శరీరం మాత్రం, భూమి మీద ఏ జంతువు శరీరంలో లేనంత అపరిశుభ్రత ఉంటుంది. పోసినా, బాత్‌రూంలో నీరు పొయ్యక పోయినా మీ బాత్‌రూంకంపు కొట్టకూడదు. మీ మూత్రం ఎప్పుడు వచ్చినా పలుచగా, తెల్లగా వస్తూ ఉంటే, మీ లోపల ఉన్న 5 లీటర్ల రక్తం యొక్క పరిశుభ్రతను గమనించవచ్చు. ఇక ఐదవది చూస్తే, మీ విరేచనం ఎప్పుడు వచ్చినా ప్లేటుకు అంటకుండా మరకలు పడకుండా, వాసన లేకుండా, క్షణాల్లో బయటకు వచ్చేస్తుంటే, దాన్ని బట్టి మీ లోపల ఉండే కోటాను కోట్ల జీవకణాల పరిశుభ్రతను, ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చు. ఇప్పటి వరకూ చెప్పిన ఐదు విషయాలలో వాసన లేకుండా, గనుక ఉంటే, మీ శరీరం లోపల పరిశుభ్రంగా, ప్రశాంతమైన వాతావరణంలో మీ అవయవాలన్నీ ప్రసాదిస్తుంది. అదే మనమైతే లేచిన దగ్గర్నుండీ పడుకునే వరకూ అన్ని చోట్ల ఎన్నోసార్లు కడుగుతూనే ఉంటాము. అయినా వాసనలు తట్టుకోలేక పౌడర్‌లు, అత్తర్లు, ఫినాయిల్స్ వాడుకుంటూ మనల్ని మనమే మోసగించుకుంటున్నాము ఇలా ఎంత కాలం పాటు? ఇప్పటికి ఎన్నాళ్ళు నుంచి ఇలా జరుగుతున్నది ? ఇక జీవితాంతం ఇంతేనా? ఆలోచించండి. కామక్రోధాదులు ఉంటే మోక్షనికి అనర్థాలు అన్నట్లుగానే కంపుకొట్టే వారి శరీరానికి ఆరోగ్యానికి అర్హత. లభించదు. మనలో పేరుకున్న కంపును మనమే బాధ్యులం కాబట్టి దాన్ని వదిలించుకుని శుభ్రం చేసుకునే బాధ్యత

ఎవరి లోపలి ఉన్నది ఎంత పరిశుభ్రమో లేదా ఎంత అపరిశుభ్రమో అన్నది తెల్చుకోవడం ఎలా అనుకుంటున్నారా? దీని కోసం పైసా ఖర్చు అక్కర్లేదు. డాక్టర్ ఫీజు అంతకంటే లేదు. రక్త పరీక్షలతో, ఎక్సరేలతో అసలు పనే లేదు. ఇక అసలు విషఁయానికొస్తే, మొదటిది, మీ నోరు నిద్ర లేచిన వెంటనే దుర్వాసన రాకుండా లాలాజలం తియ్యగా ఉంటే, మీలో ఉన్న 70 శాతం నీరు పరిశుభ్రంగా ఉన్నట్లు తెలుసుకోవచ్చు. రెండవది, మీ నాలుక మీద పాచి మందంగా లేకుండా, నాలుక చేదు లేకుండా పరిశుభ్రంగా ఉంటే మీ జీర్ణాశయం పరిశుభ్రంగా ఉన్నట్లు అంచనా వేయివచ్చు. మూడవది, స్నానం చేయ్యకపోయినా సబ్బు పెట్టకపోయినా మీ చెమట కంపు కొట్టకూడదు. అలా ఉంటే మీ చర్మం పూర్తిగా పరిశుభ్రంగా ఉన్నట్లు, నాలుగవది, మీరు ఎప్పుడు మూత్రం జీవిస్తున్నాయనే తెలుసుకోండి. లేదా వాసనలు ఎంత గాఢంగా వస్తూ ఉంటే మీ లోపల అంత మురుగు గుంట వాతావరణం ఉన్నట్లుగా గ్రహించండి. అన్నం ఉడికినదీ లేనిదీ పాత్రలో ఒక్క మెతుకును పట్టుకుంటే ద్వారానే కణాల, అవయవాల ఆరోగ్య జీవనాన్ని అర్థం చేసుకోవచ్చు. జంతువులు ఏ రోజు నాలుక గీయపు, పెట్టి పళ్ళు తోముకోవు, పుక్కిలించవు, సబ్బులు, పౌడర్‌లు వాడవు. మల మూత్రాలు వెళ్ళినా అక్కడా కడుక్కోవు. అయినా వాటిలోపల నుండి పైన చెప్పిన వాసనలు మాత్రం రావు. అందుకే వాటికి ఆరోగ్యం వరిస్తున్నది. వాటికి జీవితంలో అవయవాలు చెడిపోతాయని, గాని వయసుతో పాటు జబ్బులు వస్తాయని గాని, వారసత్వం గురించిగాని వాతావరణ కాలుష్యం గురించి గాని భయం లేదు. వాటిలోపలి నున్న పరిశుభ్రత ఆ జీవులకు ఆ అభయాన్ని కూడా మనదే కావాలి. మన అలవాట్లు మంచిగా ఉంటే చాలు, అదే శుభ్రం అయిపోతుంది. మురుగువాడల్నే నందనవనంగా మార్చే మనిషికి బారెడు శరీరాన్ని మంచిగా మలుచుకోవడానికి మనకటంటే చాలు. ఎన్నాళ్ళు సాధన చేసినా మనిషి అలా వాసనలేని శరీరం తయారవుతుందా అనే సందేహం మీకు ఉంటుంది. నేను సుమారుగా 10 సంవత్సరాల నుండి శరీరాన్ని ప్రతిరోజు లోపల శుభ్రపరుచుకుంటూ ఎక్కువగా ప్రకృతిసిద్ధమైన ఆహారాన్ని తింటూ ఉన్నందుకు ఈ 5 రకాల వాసనలు మొదలు పెట్టిన 5,6 మాసాలలోనే పోయినవి. నేను ఇన్నాళ్ళ నుండి నాలుక గీయడం లేదు, సబ్బు వాడటం లేదు, పేస్టులు, పౌడర్‌లు వాడటం లేదు. బాత్‌రూంలో ఫినాయిల్ వాడటం లేదు. అయినా 24 గంటలూ శరీరం లోపల, బయట పరిశుభ్రంగా ఉంటున్నది. ఆరోగ్యానికి, మీరు కూడా ఇలాంటి


డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

పరిశుభ్రత మీ శరీరంలో వచ్చేటట్లు చేయడానికి రోజుకు 4,5 లీటర్లు నీళ్ళు త్రాగడం, 2,3 సార్లు సాఫీగా విరేచనానికి వెళ్ళడం, ఎంతో కొంత వ్యాయామం చేయడం, రోజుకి 50–60 శాతం ప్రకృతి సిద్ధమైన ఆహారం (వండని) తినడం, మాంసాహారాన్ని మానడం మొ॥వి చెయ్యండి. త్వరలో మీరు అలాంటి పరిశుభ్రతను అనుభవించగలరని ఆశిస్తున్నాను.

## డాక్టర్ జాకీర్ నాయక్‌పై విషప్రచారాన్ని మానుకోండి

**రాజదాని ప్రతినిధి,( విజయవాడ) :** ప్రపంచ శాంతి కోసం అనేక దేశాల్లో శాంతి ప్రబలడానికి కృషి చేస్తున్న డాక్టర్ జాకీర్ నాయక్‌పై గత కొద్ది రోజులుగా జరుగుతున్న విష ప్రచారాన్ని తక్షణమే విరమించుకోవాలని ముస్లిం డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకులు, ముస్లిం సంఘాల పెద్దలు ముక్తకంఠంతో కోరారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ముస్లిం డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో డాక్టర్ జాకీర్ నాయక్‌పై జరుగుతున్న విషప్రచారాన్ని ఖండిస్తూ ఒక సమావేశం నిర్వహించారు. దీనికి ఫ్రంట్ కన్వీనర్ ఎండీ ఫతావుల్లా అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా జమాతే అహెలెహదీస్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ అహ్మద్ మదని మాట్లాడుతూ ఆధునిక యుగంలో ఇస్లామియా పరిభాషలో ఇస్లాంపై మోపుతున్న అపవాదులు, అనుమానాలు, సందేహాలను దూరం చేస్తూ ప్రపంచంలో శాంతి ప్రభోదిస్తున్నారని అయితే కొన్ని సంఘటనలు ఆధారంగా డాక్టర్ జాకీర్ నాయక్‌పై నిందారోపణలు చేయడం శోచనీ యమని తెలిపారు. ముఖ్యంగా కొన్ని ఛానల్స్‌లో ఆయన దుష్పచారం చేయడం సమంజనీయం కాదన్నారు. జాకీర్ నాయక్ చేసిన ప్రసంగాలు వాట్సాఫ్, యూట్యూబ్‌లో ఉన్నాయని, ఆ ప్రసంగాల్లో మనరాజ్యాంగానికి వ్యతిరేకంగ ఉంటే లానిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చునన్నారు. ముస్లీంలు ఖురాన్‌ను పఠించినవారు ఎవరూ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహించరని, ఆఖరుకు ఏ మతంలో కూడా ఒక మనిషిని మరో మనిషిపై క్రూరత్వం చూపమని చెప్పలేదని తెలిపారు. ఈ సమావేశంలో ముస్లీం డెవలప్‌మెంట్ సొసైటి రాష్ట్ర అధ్యక్షులు మునీర్ అహ్మద్, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జమాతే ఇస్లామీ హింద్ అడ్వయిజరీ బోర్డు మెంబర్ మహ్మద్ దావూద్, పీఆర్ జమాతే ఇస్లామీ హింగ్ నాయకులు ఆలీ, స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరీముద్దీన్, ముస్లీం జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు అబ్దుల్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చతికిలబడిన సర్వే !

➢ మొదటి పేజీ తరువాయి


తొలగించగలిగితే సర్వే త్వరితగతిన సర్వే అంశాన్ని నాడు నరసరావు పేట పురపాలక కమిషనర్ భానుప్రతాప్ స్వయంగా పరిశీలన చేశారు. ఆయనకు కూడా జిప్పర్‌కోడ్ తెరచుకోని పరిస్థితి ఎదురైంది. దీనిపై రాష్ట్రస్థాయి సాంకేతిక నిపుణులను సంప్రదించారు.

**అవగాహన లోపమే కారణం !**

జిల్లా వ్యాప్తంగా సర్వేకు మూడు వేల మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు. వీరికి తొలుత ప్రత్యేక శిక్షణ సైతం ఇచ్చారు. అయితే అరకొర శిక్షణతో క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున సమాచారం సేకరించాల్సి రావడం కష్టంగా మారింది. అంతర్జాల సమస్య తరచూ తలెత్తి సర్వే ముందుకు సాగనివ్వండం లేదు. సాంకేతిక తప్పై సిబ్బందికి అవగాహన అంతంత మాత్రం కావడంతో ఒక అడుగు ముందుకు పడటం లేదు. సాక్షాత్తు జిల్లా అధికారులకు సమస్య ఏంటో, ఎలా చక్కదిద్దాలో అర్థంగాక తలలు పట్టుకుంటున్నారు. మరోవైపు గ్రామ స్థాయిలో అంతర్జాల సేవలు సక్రమంగా లేకపోవడం కూడా సమస్యగా మారింది. ప్రధానంగా ఇంటి నెంబరు కేటాయించే జిప్పర్ కోడ్ ఆన్‌లైన్‌లో తెరచుకోకపోవడంతో జిల్లా వ్యాప్తంగా సర్వే స్తంభించింది. ఈవిషమయై నరసరావు పేట ఆర్.డి.ఒ.జి. రవీందర్‌ను'న్యూస్‌టుడే' ప్రశ్నించగా అన్ని చోట్ల సాంకేతికపరమైన సమస్య ఉందని తెలిపారు. దీనిని సాంకేతిక నిపుణులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తారన్నారు.

# దేవాలయాలకు పుష్కర శోభ

**రాజధాని,ప్రతినిధి- తుళ్ళూరు :** కృష్ణానది పుష్కరాలకు నెలరోజుల వ్యవధి కూడా లేకపోవడంతో దేవాదాయశాఖాధికారులు దేవాలయాల స్థితిగతులను సమీక్షిస్తున్నారు.దేవాలయాలకు పుష్కరశోభ సంతరించుకొనేలా అవసరమైన చర్యలు చేపడుతున్నారు.జిల్లాలో 333 దేవాలయాలు,సత్రాలు ఉండగా వాటిని రంగులతో, విద్యుత్ కాంతులతో అలంకరించే పనులు చేపడుతున్నారు.ఇందు కోసం సుమారు 70 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.ఈ నిధులు సరిపోని పక్షంలో ఆలయ బడ్జెట్ నుండి సమకూర్చుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు.జూలై నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయాలన్న కృతనిశ్చయంతో దేవాలయాలను అలంకరిస్తున్నారు.కొన్ని చోట్ల దేవాలయాలకు మరమ్మతులు చేపడుతున్నారు.భక్తులు కృష్ణానదిలో స్నానమాచరించిన అనంతరం దేవాలయాలను సందర్శిస్తారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా


ఆంజనేయస్వామి ఆలయంను మరమ్మతులు చేస్తున్న దృశ్యం

జాగ్రత్తలు తీసుకుంటున్నారు.పుష్కరాలను పురస్కరించుకొని తుళ్ళూరు మండలంలో 8 ఘాట్లను నిర్మిస్తున్నారు.రాయపూడి, హరిశ్చంద్రపురం,తాళ్ళాయపాలెం,వెంకటపాలెంలో ఘాట్లు నిర్మిస్తున్నారు.

## పరిశ్రమలకు అమరావతి అనుకూలం

**రాజధాని ప్రతినిధి,(విజయవాడ) :** ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల స్థాపనకు అనుకూలమని లూమాక్స్ ఎనర్జీ సొల్యూషన్స్ దక్షిణ భారత సీనియర్ ఉపాధ్యక్షుడు ద్వివేది అన్నారు. లూమాక్స్ బృందం అమరావతిలో పర్యటించింది. అనంతరం టిక్కిలోరోడ్డులోని హోటల్ మానర్ ఫుడ్‌ప్లాజాలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ద్వివేది మాట్లాడుతూ అమరావతికి దేశంలోని ప్రముఖ పట్టణాల నుంచి రవాణా సదుపాయం ఉందని చెప్పారు. రానున్న కాలంలో అమరావతి పరిశ్రమల కేంద్రంగా. రానున్న కాలంలో అమరావతి పరిశ్రమల కేంద్రంగా గుర్తింపు పొందుతుందని చెప్పారు.లుమాక్స్ 1945 నుంచి వ్యాపారం రంగంలో కొనసాగు తుందని, ఆరు రాష్ట్రాల్లో 29 కర్మాగారాలు ఉన్నాయని తెలిపారు. ఆటోమొబైల్ లైటింగ్ రంగంలో మార్కెటింగ్ షేర్ 70 శాతంపైగా లూమాక్స్ ఉందన్నారు. పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) ద్వారా 2014లో ఉత్పత్తులు ప్రారంభించినట్లు చెప్పారు.

# పర్యాటక ప్రాంతంగా వెలివర్రు

### పేరంటాలమ్మవారి పాలక మండలి ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే శివ వెల్లడి


వెలివర్రులో ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకమండలి

**తాళం హనుమంతరావు, ఉండి, (రాజధాని వార్తలు) :** వెలివర్రులోని శ్రీవారి పేరంటాలమ్మ వారి ఆలయాన్ని టూరిస్టు కేంద్రంగా అభివృద్ధి చేస్తానని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు స్పష్టం చేసారు. బుధవారం అమ్మవారి ఆలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ఛైర్మన్‌గా కళ్ళేపల్లి సతీష్‌రాజు, సభ్యులుగా ఆర్ నాగసంజీవరాజు, గాదిరాజు శివరామరాజు, పెచ్చెట్టి సద్మావతి, ముదునూరి వెంకటపతిరాజు, తలుపుల వెంకటేశ్వరరావు, ఎర్రవరపు ధనలక్ష్మి, కాళ్లకూరి సురేష్‌లతో ఆలయ కార్యనిర్వహణాధికారి తోట శ్రీనివాసరావు ప్రమాణం స్వీకారం చేయించారు. పాలకవర్గాన్ని రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే శివరామరాజు, ఉండి, ఆకివీడు ఏఎంసీ ఛైర్మన్లు కొత్తపల్లి గోపాలకృష్ణరాజు, మోటుపల్లి వర ప్రసాదు, కాళ్ల మండల పార్టీ అధ్యక్షులు బండారు వేణుగోపాలరావులు అభినందించారు. కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు, మండల సర్పంచుల ఛాంబరు అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్ సమర్థవంతంగా నిర్వహించారు.

**మూడు జిల్లాల నుంచి భక్తులు రాక**

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తన పుట్టినూరు ఉప్పులూరు నుంచి గగ్రపు బండిపై ఈ ఉత్సవాల్లో పాల్గొన్న అనుభూతులను గుర్తు చేసుకున్నారు. ఉగాది రోజున ప్రారంభమయ్యే ఈదేవత ఉత్సవాలకు ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారన్నారు.ఇన్ని విశిష్టత కల ఈఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే పూనుకోవడం శుభపరిణామన్నారు. ఎమ్మెల్యే శివ ఆలోచనలను తూ.చ తప్పకుండా అభివృద్ధి చేయగల సత్తా ఉన్న యువకుడైన సతీష్‌ను ఎంపిక చేసి ఛైర్మన్ బాధ్యతలను అప్పగించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆలయ నిర్మాణం పూర్తి అయ్యిందని, త్వరలో ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులకు అవసరమైన షెడ్లు, స్నానాల చెరువు,ఉద్యానవనాన్ని, భక్తుల సౌకర్యార్థం అన్ని మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేస్తానన్నారు. ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి భక్తుల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. అందుకు అవసరమైన సహకారాన్ని తాను అందిస్తానన్నారు. ఛైర్మన్ సతీష్‌రాజు మాట్లాడుతూ ఉండి ఎమ్మెల్యే శివ తన పట్ల నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వర్థంగా, నీతి, నిజాయితీలతో నిర్వహించి భక్తుల మనోభావాలను చూరగొంటానన్నారు. తనలాంటి యువకులకు టిడిపి పార్టీలో లభిస్తున్న ఆదరణను మర్చిపోనన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గారావు, ఎంపిటిసి నరిసె భారతి, ఎండోమెంట్ ఇనస్పెక్టరు సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జి ఎంపిడివో వి రెడ్డియ్య, ఈవో సత్యనారాయణరాజు, ఉండి నీటి సంఘం డీసీ అద్యక్షులు తోట ఫణిబాబు, కలువపూడి సొసైటీ అధ్యక్షులు మంతెన రాంబాబు, ఎంపిపిలు దలియ లక్ష్మి, పాలా చలపతిరావు, పిన్నంరాజు వాణి, ఆరేటి తాతపండు, జడ్‌పిటిసీలు కరిమెరక తులసి, గేదల జాన్, నేతల బేబి, ఉండి సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు, మాజీ ఎంపిపి కనుమూరు రామకృష్ణరాజు, ఉండి వైస్ఎంపిపి మంతెన కృష్ణకుమారి, గాదిరాజు నారాయణరాజు, బిజేపి నాయకులు సాయి దుర్గరాజు, పేరిచర్ల సుభాష్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం చేయకపోతే ఉద్యమం


బహిరంగ సభకు హాజరైన జనసందోహం


జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్న జగన్

- పోలవరం నిర్మాణానికి సహకరించండి
- కుక్కునూరు రైతుల రిలే దీక్షకు వైఎస్ జగన్ సంఘీభావం
- ముదునూరి వెంకట సత్యనారాయణరాజు

**కుక్కునూరు, (రాజధాని వార్తలు ప్రత్యేక ప్రతినిధి) :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లించకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇటీవల ఆయన తొలిసారిగా తెలంగాణ నుండి ఆంధ్రాలో విలీనమైన కుక్కునూరు మండల కేంద్రంలో పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల సమస్యలు విస్మరించి విమానాల్లో తిరుగుతూ చక్కర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టుపై ఎన్నోసార్లు విమానంలో, హెలికాప్టర్‌లో చక్కర్లు కొట్టారని కానీ ఆ ప్రాజెక్టు ఇంతవరకు ముందుకు సాగడంలేదని అన్నారు. కనుక ప్రజలు పోలవరం ప్రాజెక్టు కోసం సహకరించాలని, తాను గతంలోనే 110 కి.మీ. పాదయాత్ర చేసి పోలవరం ప్రాజెక్టుకు చేరుకుని అక్కడ సమస్యలు పరిశీలించానని, ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. సమీపంలో వున్న పట్టిసీమ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఒక నష్టపరిహారం చెల్లించి కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంత భూ నిర్వాసితులకు తక్కువ నష్టపరిహారం చెల్లించడమేమిటని ఆయన ప్రశ్నించారు. వీరి డిమాండ్లను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం నుండి సమాధానం రాబడతామని, అనుకూలంగా లేకపోతే నిర్వాసితుల తరుపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తాననిజగన్ ప్రకటించారు. చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారని, రైతులకు, డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగ యువతకు ఎన్నో వాగ్దానాలు చేసి ఆచరణలో ఏమీ చేయలేకపోయారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇంటికో విమానం అంటూ చంద్రబాబు వాగ్దానం చేసినా ఆశ్చర్యం లేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమతోపాటు యావత్తు రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని, అందుకోసం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఆయన హయాంలో తవ్విన పోలవరం కుడికాల్వ ఇంకా పూర్తికాలేదని కానీ ఆఘమేఘాలమీద పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని కమీషన్ల కోసం కక్కుర్తిపడి పూర్తిచేశారని అన్నారు. గోదావరి జలాలు పట్టిసీమ ద్వారా బయటకు తరలించడానికి చేస్తున్న ప్రయత్నం వృధాప్రయాస అని దానికి స్టోరేజి పాయింట్ ఎక్కడ అని ప్రశ్నించారు. విడుదల చేసిన జీవోలో కూడా ఎక్కడా రాయలసీమకు గోదావరి జలాలు తరలిస్తామని పేర్కొనలేదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రైతుల ఆందోళన సమంజసమైనదేనని, ఎకరాకు రూ. 20 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, ప్రతి కుటుంబానికి గృహనిర్మాణం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని జగన్ డిమాండ్ చేశారు. ఆయన వెంట పర్యటనలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఆళ్ళ నాని, మాజీ ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఘంటా మురళీరామకృష్ణ, పార్టీ నాయకులు చలమోలు అశోక్‌గౌడ్, కొఠారు రామచంద్రరావు, పిళ్ళంగోళ్ళ శ్రీలక్ష్మి తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో గిరిజనులు, రైతులు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారిన 'దక్షిణ చైనా సముద్ర ప్రాంతం'




దక్షిణచైనా సముద్రంలోని దీవులపైనా 'నైన్ డాష్ లైన్' పరిధిలోకి వచ్చే ప్రాంతాలపైన తమకు చారిత్రక హక్కులుఉన్నాయన్న చైనా వాదనను ఫిలిఫ్పీన్స్ హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం దృష్టికి తీసుకెవెళ్లడం, చైనా వాదనను తిరస్కరిస్తూ పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ నియమించిన ఐదుగురు సభ్యుల ట్రిబ్యునల్ మంగళవారం సంచలనాత్మక తీర్పు నివ్వడం తాజా పరిణామం. తమకు చారిత్రక హక్కులున్నాయన్న చైనా ప్రకటనకు చట్టపరమైన ఆధారాలు కూడా ఏమీ లేవని కోర్టు స్పష్టం చేసింది. ట్రిబ్యునల్ తీర్పుపై చైనా ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ తీర్పు చెల్లదని, దానిని తాము పరిగణనలోకి తీసుకునేది లేదని స్పష్టం చేసింది. ఇటువంటి తీర్పుతో దక్షిణ చైనా సముద్రంపై చైనాకున్న భౌగోళిక సార్వభౌమాధికారం, సముద్రయాన హక్కులు , ప్రయోజనాలకు ఎటువంటి భంగం కలగబోదని చైనా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. చైనా దక్షిణ ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్రంలో భాగంగా ఉన్న 35లక్షల చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం కల సముద్ర ప్రాంతాన్ని దక్షిణచైనా సముద్రంగా పరిగణిస్తున్నారు. ఇది 'యు' ఆకారంలో ఉంటుంది. ఈ పరిధిని చైనా తొమ్మిది గీతలతో చూపిస్తూ ఉన్నందున 'నైన్ డాష్‌లైన్' వాడుకలోకి వచ్చింది.

### చైనాకు హక్కులేదన్న అంతర్జాతీయ ట్రైబ్యునల్ తీర్పు




సముద్రతీర ప్రాంతాలైన ఫిలిప్పీన్స్,వియత్నాం,మలేషియా, ఇండోనేషియా, తైవాన్ దేశాలు చైనా వాదనను వ్యతిరేకిస్తున్నాయి. దక్షిణ చైనాపై తమకూ హక్కులున్నాయనేది వీరి వాదన. వందల ఏళ్ల క్రింత తమ దేశ చక్రవర్తులు ఆయా దీవులను కనుగొన్నారని అప్పటి నుంచి ఇప్పటి వరకూ వాటిపై నియంత్రణ కొనసాగిస్తున్నామని చైనా పేర్కొంది. దీనికి అనుబంధంగా మరో ఏడు కృత్రిమ దీవుల నిర్మాణంచేపట్టి మరికొన్నిచోట్ల ఉన్నవాటిని విస్తరించింది. 70వ దశకంలో పారాసెల్ దీవులనుంచి దక్షిణ వియత్నాం నావికాదళాన్ని చైనా వెళ్లగొట్టింది. ఫిలిప్పీన్స్ చేస్తున్న వాదనలో కూడా హేతుబద్ధత లేకపోలేదు. ఐక్యరాజ్యసమితి సముద్రజలాల ఒపందం ప్రకారం ఒక దేశ ప్రధాన భూభాగంనుంచీ నిర్దిష్ట దూరాన్ని లెక్కేసి ఆ మేరకే ఆ దేశ సరిహద్దు జలాలను నిర్ణయిస్తారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో తమ సేనలు జపాన్ సైన్యాన్ని ఒడించి స్వాధీనం చేసుకున్న దీవులు గనుక చట్టపరంగా కూడా తమకు తిరుగులేని హక్కులున్నాయన్నది చైనా వాదన. నియమావళి ప్రకారం, అంతర్జాతీయ సాగర జలాల న్యాయ ట్రిబ్యునల్ అధ్యక్షుడిగాఉన్న వ్యక్తే ఒక సమస్యపై ఏర్పడే ట్రిబ్యునల్ సభ్యుల పేర్లు సూచించాలి. పిలిప్పీన్స్ ఫిర్యాదుచేసే సమయానికి ఆ పదవిలో ఉన్న జపాన్‌కు చెందిన న్యాయమూర్తి సభ్యులను ప్రకటించారు. తూర్పు చైనా సముద్రంలో తమకూ, జపాన్‌కూ మధ్య విభేదాలున్న నేపథ్యంలో ఆయన ఆ పని చేయకూడని చైనా మరో వాదన.

**అమెరికా పాత్ర:** అయితే, ఇక్కడ చైనా కృత్రిమంగా నిర్మించిన దీవుల గుండా అమెరికా ఓడలు వెళ్లడానికి వీల్లేదని చైనా విభేదిస్తోంది. దక్షిణ చైనా సముద్రంలో చైనా అజమాయిషీని అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదనేది తేటతెల్లం. దక్షిణ చైనా సముద్రంపై ట్రిబ్యునల్ తీర్పు తుది నిర్ణయమనీ, చట్టబద్ధంగా దానికి కట్టుబడి ఉండాల్సిందేనని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ పేర్కొన్నారు. అంతర్జాతీయ సముద్ర జలాల్లో ఏదో ఒక దేశం పెత్తనం ఉండటం సరికాదని అన్ని దేశాల నౌకలూ సముద్రంగుండా ప్రయాణించవచ్చని వీరి వాదన. ఫిలిప్పీన్స్ వంటి మిత్ర దేశాలకు మద్దతు నిస్తోందని చైనా ఆరోపణ, ఫిలిప్పీన్స్‌తో రక్షణ భాగస్వామ్యం బుష్ అమెరికా అధ్యక్షుడుడిగా ఉన్న నాటి నుంచి విస్తరిస్తోంది. దక్షిణ చైనా సముద్రంలో క్రియాశీలకమైన పాత్ర పోషించడం ద్వారా చైనాయత్నాలను అడ్డుకోవాలనేది అమెరికా ఆలోచన.

**కీలకమైన ప్రాంతం:** దక్షిణ చైనా సముద్రం మీదుగా ఏటా దాదాపు 5 ట్రిలియన్‌డాలర్ల సముద్ర వాణిజ్యం జరుగుతోంది. ప్రపంచదేశాలతో చైనా వాణిజ్యానికి ఎంతో కీలకమైన నౌకామార్గం. ఈ సముద్రంలోఅధిక సంఖ్యలో చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నట్లు అంచనా. అందుకే దీనిపై చైనా తన అజమాయిషీని వదులుకోడానికి చైనా సిద్ధపడటంలేదు. తాజాగా అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో చైనా వ్యతిరేక దేశాలైన వియత్నాం వంటి దేశాలకు తమ అస్త్రాలను ఎక్కుపెట్టేందుకు అవకాశం కలుగుతోంది. ఈ జలాలపై 1940కంటే ముందు నుంచీ తమ అజమాయిషీలో ఉన్నాయని చైనా చెబుతుండగా, 17వ శతాబ్దంనుంచి ఆ దీవులను పాలించింది తామేనని వియత్నాం స్పష్టం చేస్తోంది. స్ప్రార్లీ దీవులపై అసలు హక్కు తనదని ఫిలిప్పీన్స్ వాదన. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ద లా ఆఫ్ ద సీ ప్రకారం దక్షిణ చైనా సముద్రంపై తమకు సైతం హక్కులు ఉన్నట్లు మలేషియా, బ్రూనై దేశాల వాదన. ఈ వివాదాన్ని అంతర్జాతీయ దృష్టికి తీసుకువెళ్లింది మాత్రం ఫిలిప్పీన్స్.

**పరిణామాలు:** ఈ వివాదం ప్రాంతీయ సంక్షోభంగా మారే అవకాశాలు లేకపోలేదు. ఇది ఒక భావోద్వేగంతో కూడిన అంశంగా కూడా మారుతోంది. ఫిలిప్పీన్స్ వాదనను సమర్థించినందున వియత్నాం, ఇండోనేషియా, మలేషియా, తైవాన్ కూడా తమకు దక్షిణ చైనా సముద్రం విషయంలో తమ హక్కులను కాపాడాల్సిందిగా న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉంది. 'ఆసియన్' వేదికగా పరిష్కారం కనుగొనాలనే ప్రయత్నం గతంలో జరిగింది. అది అమలు కాలేదు. ఈ వివాదం మరింత ముదురుతుందనేది మాత్రం సుస్పష్టం.

## ఐటిడిఏ వద్ద త్వరలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు

### – పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, కొయ్యలగూడెం :** కోటరామచంద్రపురం ఐటిడిఎ కార్యాలయం వద్ద ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కొద్దిరోజుల్లో ప్రారంభమవుతుందని పోలవరం ఎంఎల్ఎ మొడియం శ్రీనివాసరావు తెలిపారు. కొయ్యలగూడెం మండలం కన్నాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కన్నాపురం జడ్‌పి హైస్కూల్‌కు రూ. 41.35 లక్షలు రాష్ట్రీయ మాధ్యమిక విద్యామిషన్ నిధులతో నిర్మించిన 8 అదనపు తరగతి గదుల భవనాన్ని గురువారం ఎంఎల్ఎ ప్రారంభించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. కొయ్యలగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించేందుకు ముమ్మర కృషి జరుగుతోందని ఆయన సెలవిచ్చారు. కన్నాపురం, బయ్యనగూడెంలలో శాఖా గ్రంథా లయాలు ఏర్పాటు గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి దృష్టికి తీసుకువెళ్ళి మంజూరు చేయించడం జరుగుతుందని ఎంఎల్ఎ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, బడి పిలుస్తోందిరా.. కార్యక్రమాన్ని బడి మానేసిన బడిఈడు పిల్లలను అందరినీ బడిలో చేర్పించేందుకు యజ్ఞంలా చేపట్టారని శ్రీనివాసరావు అన్నారు.


కన్నాపురంలో హైస్కూలు అదనపు తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ

కన్నాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూర్వ విద్యార్థుల సహాయసహకారాలతో కార్పొరేట్ హైస్కూలు స్థాయిలో నిలిపారని డిజిటల్ బోధన సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారని ఎంఎల్ఏ ప్రశంసించి అభినందించారు. విద్యాప్రమాణఆలు, పదోతరగతి ఉత్తీర్ణత నూరు శాతం, క్రీడా పోటీలలో ఇక్కడ విద్యార్థులు, విద్యార్థినులు జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలలో పాల్గొని గెలుపొందటం పోలవరం నియోజకవర్గానికే గర్వకారణంగా ఉందని ఆయన కొనియాడారు. హైస్కూలులో వనరులు అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఉపాధ్యాయుడు డివిఎన్‌వి రామారావు (రాంబాబు)ను, పిఇటి ప్రసాద్‌ను, ఉపాధ్యాయ బృందాన్ని బహుదా అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన డివైఇవో ఎం తిరుమలదాసు, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎస్ బాజీ, ఉపాధ్యాయుడు రాంబాబు ప్రసంగించారు. హైస్కూలు ఉపాధ్యాయ బృందం తరఫున ఉపాధ్యాయుడుగా రాంబాబును ఎంఎల్ఎ శ్రీనివాసరావు సత్కరించారు. తొలుత హైస్కూలు ఆవరణలో ఎంఎల్ఏ మొక్కలు నాటారు. అనంతరం అదనపు తరగతి గదుల భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కన్నాపురం సర్పంచ్ మడకం వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు చాపల, సొంగా శ్రీనివాసరావు, ఎంపిడివో ఎం రాజు, తహశీల్దారు చెన్నుపాటి మహేశ్వరి, ఎంఇవో సుబ్బారావు, హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీప్రసాద్, ఆర్ఎంఎస్ఎ డిప్యూటీ ఇఇ కోటేశ్వరరావు, సర్పంచ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా చెస్ అసోషియేషన్ చెదరంగం పోటీలు




**కరింశెట్టి మూర్తి, రాజధాని ప్రతినిధి, వీరవాసరం:** పశ్చిమగోదావరి జిల్లా చెస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వీరవాసరం మండలస్థాయి జూనియర్ చదరంగం పోటీలను వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, వీరవాసరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఛైర్మన్ గొర్రె క్రిష్ణమూర్తి ప్రారంభించారు. ఈ పోటీలలో మండలలోని వివిధ పాఠశాలలను నుండి 30మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవానికి గుండా రామకృష్ణ అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదరంగం శిక్షణ ఇవ్వటానికి వీరవాసరం కళాపరిషత్ ఏర్పాట్లు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలిగొట్ల ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల ప్రసాద్ మాట్లాడుతూ విధ్యార్థుల మేదస్సు పెరగటానికి చదరంగం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి పి.శ్రీసాయిబస్వంత్, ద్వితీయ బహుమతి టి.సి.యస్.ఎ.రమణ్, తృతీయ బహుమతి డివియన్ హర్ష, కన్సోలేషన్ బహుమతిగా గొర్రె తేజోక్రిష్ణ గెలుపొందారు. పోటీలలో గెలుపొందిన వారందరు ఈనెల 17వ తేదీన వెస్ట్‌బెర్రీ స్కూల్ భీమవరం నందు జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి కిషోర్, కోచ్ కె.వెంకటేశ్వరరావు, కళాపరిషత్ సభ్యులు పాలా ఆంజనేయులు, గుండా మురళీకృష్ణ, భీమా మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజారు నిర్మాణ పనులు వారం రోజులలో ప్రారంభం

### – మార్కెటింగ్‌శాఖ ఇఇ విశ్వనాథరెడ్డి

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, కొయ్యలగూడెం :** కొయ్యలగూడెంలో రైతుబజారు నిర్మాణ పనులు వారం రోజులలో ప్రారంభం అవుతాయని మార్కెటింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి విశ్వనాథరెడ్డి తెలిపారు. కొయ్యలగూడెంలో వారపుసంత ప్రాంతాల్లో రైతుబజారు కోసం కేటాయించిన స్థలాన్ని గురువారం ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, తహశీల్దారు చెన్నుపాటి మహేశ్వరి, పోలవరం ఎఎంసి సీనియర్ కార్యదర్శి వీరాస్వామిలతో కలిసి ఆయన పరిశీలించారు. రైతుబజారుకు స్థలం కేటాయింపునకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చారని శుక్రవారం స్థలాన్ని సర్వే జరిపి కొలిచి మార్కెట్ కమిటీకి అప్పగిస్తామని తహశీల్దారు మహేశ్వరి ఇ.ఇ కి చెప్పారు. 6 లక్షల రూపాయల వ్యయంతో తొలుత 10 మంది రైతులు కూరగాయలు దుకాణాలు నిర్వహించుకోవటానికి రైతుబజారు నిర్మించడం జరుగుతుందని, రైతులు మరింత ఎక్కువ మంది తమ కూరగాయలు ఉత్పత్తులు అమ్ముకోవటానికి వస్తే వారికి కూడా అదనంగా ఇక్కడ రైతుబజారు, వసతులు నిర్మించడం జరుగుతుందని ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చెప్పారు. స్థలం స్వాధీనం, నిర్మాణం పనులకు సంబంధించి చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ ఎ ఇ వెంకటేశ్వరరావును, ఎఎంసి సీనియర్ కార్యదర్శి వీరాస్వామిలను ఆయన కోరారు. అంతకు ముందు ఇ ఇ విశ్వనాథరెడ్డి కొయ్యలగూడెంలోని వ్యవసాయమార్కెట్ యార్డు ఆవరణలో కలియ తిరిగి, రైతు విశ్రాంతి భవనాన్ని, గోదాములను, ఆవరణలో చిట్టడవిలో పెరిగిన ముళ్ళ పొదలను పరిశీలించారు. యార్డు ఆవరణలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి బోరును, విద్యుత్ మోటారును మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చి ఆవరణలో పాతే మొక్కలకు నీటి సదుపాయం కల్పించాలని ఎఎంసి ఛైర్మన్‌ను ఇఇ కోరారు. యార్డు ఆవరణలోని ఇంటర్నల్ రహదారులపై సిసి రోడ్డు నిర్మించడానికి మార్కెట్ కమిటీ పరిపాలనా కార్యాలయ భవన నిర్మాణానికి యార్డు ఆవరణలో జాతీయరహదారిని ఆనుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించటానికి నిధులు మంజూరు కోసం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపామని ఇఇకి వివరించారు. బోరు, మోటారు మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆ పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. యార్డు ఆవరణలో చేపట్టవలసిన మొక్కల పెంపకం, ఆవరణ శుభ్రపరచి ఉపయోగకరంగా చేయటానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఇఇ కోరారు.


మార్కెట్ యార్డు ఆవరణను ఈఈ విశ్వనాథరెడ్డి పరిశీలిస్తున్న దృశ్యం

## అంగప్రదక్షణ భక్తులకు ఆధార్ తప్పనిసరి

**రాజధాని :** తిరుమల శ్రీవారి ఆలయంలో అంగప్రదక్షణ చేసేందుకు టికెట్లు పొందే భక్తులకు ఆధార్ కార్డు తప్పనిసరి చేయాలని టీటీడీ నిర్ణయించింది. అంగప్రదక్షణ సేవకు రోజూ పరిమితంగానే 750 టికెట్లు ఇస్తున్నామని, టికెట్ల కేటాయింపులు ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల రొటేషన్ పద్ధతిలో అందరికీ కేటాయింపులు జరిపే వీలుంటదని టీటీడీ ఈవో చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డి గూడెం :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక పేరంపేట రోడ్డులో గల రామయ్యపేట, పైడిపాక నిర్వాసితుల కాలనీలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.



వాతావరణంలో అసమతౌల్యం కారణంగా జీవరాశికి తీవ్రనష్టం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో జీవరాశి మనుగడ కావాలంటే పచ్చదనం ఆవశ్యకత ఉందన్నారు. పచ్చదనం, పరిశుభ్రత ఉద్యమంలా కొనసాగాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.లవన్న, తహశీల్దారు జీవీవీ సత్యనారాయణ, ఎంపీడీవో పి.శ్రీదేవి, ఈవోఆర్డీ యు.వెంకటేశ్వర్లు, అటవీ శాఖ డీఆర్వో కరుణాకర్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, కారెం రాజబాబు, యు.పోసిబాబు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంక్‌ను ప్రారంభించిన సర్పంచ్



**ఏలూరు (రాజధాని ప్రతినిధి) :** ఏలూరు రూరల్ మండలం శనివారపుపేట గ్రామంలోని నడిబొడ్డున చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌ను ప్రారంభించడం అభినందనీయమని శనివారపుపేట సర్పంచ్ కూరపాటి లూర్ధమ్మ అన్నారు. గోదావరి గ్రామీణ బ్యాంక్ శనివారపుపేట బ్రాంచ్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు.

## జగన్ చట్టాల గురించి తెలుసుకోవాలి

**ముదునూరి వెంకట సత్యనారాయణరాజు, ఏలూరు (రాజధాని ప్రతినిధి) :** ఒక రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టాలు గురించి తెలుసుకుని మాట్లాడవలసిందిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినవన్ని అబద్దాలు అని గ్రహించి జిల్లాలో వైఎస్ఆర్‌కాంగ్రెస్‌కు చోటు లేకుండా చేశారన్నారు. జిల్లా ప్రజలందరూ కూడా నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని నమ్మి ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీకి ఘనవిజయం అందజేసారన్నారు.

## తెలుగుదేశం పార్టీకి బి.సిలే అండ



**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు :** మండల బి.సి సెల్ సమావేశం మండల బి.సి సెల్ అధ్యక్షుడు మజ్జిగ నాగరాజు అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో మండల నాగరాజు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కి బి.సిలే అండగా ఉన్నారని బి.సిల అభివృద్ధి టి.డి.పి హయాంలోనే జరుగుతుంది.కార్పోరేషన్ నుండి 50శాతం రాయితీతో వ్యాపారంనకు లోన్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. ఈ కార్యక్రమములో ఎమ్.పి.పి తుమ్మల కోమలి, కాట్రు పాపారావు, అచ్చిరమేష్, నంగలం సత్యనారాయణ,గండి కృష్ణ,పామర్తి నాగేశ్వరరావు ,యజ్జవరపు సీతారామయ్య,ముదిగిరి నాగేశ్వరరావు, శివవరపు దుర్గాప్రసాద్,చెండుగొండి బుచ్చేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రవంతి ట్రస్ట్ స్కూల్‌కు బెంచీలు పంపిణీ




**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు:** శ్రవంతి చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో కె సీతారామపురం ఎమ్.పి స్కూల్ నందు కార్యక్రమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థుల కోసం 10 బెంచీలు,నోట్ బుక్స్,ఇతర ఉపకరణాలు అందించడం జరిగింది. స్కూల్ ఆవరణంలో వనభారతి,వనహరతి కార్యక్రమంలో మొక్కలు నాటడం,గ్రామంలో గ్రామస్తులు, పిల్లలు ఉపాధ్యాయులు కలసి ఇంటింటికి మొక్కలు నాటడం కోసం అవగాహన ర్యాలి నిర్వహించ బడింది. ఈ కార్యక్రమములో ట్రస్టు ఛైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, సర్పంచ్ సుదిమెళ్ళ బాగ్యం,ఎమ్.పి.పి తుమ్మల కోమలి, మండల టి.డి.పి అధ్యక్షుడు చెన్నుబోయిన శివయ్య, ట్రస్టు గౌరవ అధ్యక్షులు తుమ్మల చిట్టియ్య, పోతునూరి సత్యనారాయణ, వీరమాచనేని బుజ్జి, దానియోలు, మేడేపూడి రామోహన్‌రావు,గోట్టాపు వాసు, యర్రంశెట్టి రామాంజనేయ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి అనకాల మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.

## డైనమిక్ పోలీస్ ఎస్ఐ తులసీధర్

**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు :** హనుమాన్‌జంక్షన్ ఎస్సై బెజవాడ తులసీధర్ 30వ తేదిన జరిగిన దొంగతనంలో తెలివితేటలతో కేవలం 6రోజు లలోనే దొంగలను పట్టుకోవటం జరిగింది ఈ విషయంలో ప్రజలు ఎస్సై తులసీధర్‌కు కృతజ్ఞతలు తెలుచున్నారు. ఇలాంటి డైనమిక్ ఎస్సై హనుమాన్‌జంక్షన్‌లో ఉండటం సంతోషకరమని ఆయన మరింత కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఎస్సై తులసీధర్‌ను పరామర్శించిన రాజకీయ నాయకులు



**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానిప్రతినిధి :** హనుమాన్ జంక్షన్ ఎస్సై తులసీధర్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు కాగా బుధవారం రాత్రి ఆయనను హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయటం జరిగింది. గురువారం ఉదయం రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు ఆయనను పరామర్శించారు. పరామర్శించిన వారు శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, డా.దుట్టా రామచంద్రరావు,జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, బాపులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కొల్లి వెంట్రావు,సరిపల్లి అద్బుతరావు, మండల తెలుగు అధ్యక్షులు చెన్నుబోయిన శివయ్య, డి.రాజేశ్వరరావు, చలమలశెట్టి రమేష్ బాబు, నక్కా గాంధీ,యమ్.ఆర్.ఓ గోపాలకృష్ణ, ఆగిరిపల్లి ఎస్సై రాజేంద్రప్రసాద్,వీరవల్లి ఎస్సై మురళీకృష్ణ, సర్పంచ్ కాకాని అరుణ,ఉపసర్పంచ్ కాకాని బాబు, యమ్.పి.పి తుమ్మల కోమలి,సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, గన్నవరం శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించటం జరిగింది.

## మైనర్లకు మద్యం అమ్మితే లైసెన్సులు రద్దు...

**రాజధాని,ప్రతినిధి– విజయవాడ :** మైనర్లకు మద్యం అమ్మితే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని ఏపీ ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించినా ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో చిన్నారి రమ్య మృతి ఘటన బాధాకరమని రవీంద్ర వ్యాఖ్యానించారు.

## ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ కనెక్షన్

### – జిల్లా కలెక్టరు డాక్టర్ కాటంనేని భాస్కర్

**ముదునూరి వెంకట సత్యనారాయణరాజు, ఏలూరు (రాజధాని ప్రతినిధి) :** జిల్లాలో అర్హత గల ప్రతీ కుటుంబానికి దీపం పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టరు కాటంనేని భాస్కర్ జిల్లా పౌర సరఫరాల అధికారి కె శివశంకరరెడ్డిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయంలో తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టరు వీడియోకాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని రేషన్ షాపుల ద్వారా గ్యాస్ కనెక్షన్ ఉన్నవారు ఎంతమంది, లేనివారు ఎంతమంది, డేటాలో నమోదు చేసి గ్యాస్ కనెక్షన్ లేనివారికి వెంటనే



దరఖాస్తు చేయించి వారికి గ్యాస్ మంజూరు చేయాలని కలెక్టరు డిఎస్ఓను ఆదేశించారు. మీ సేవాలో 107 పట్టాదార్ పాస్‌పుస్తకాలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్నాయని పాస్ పుస్తకాలు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టరు చెప్పారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ కె ప్రభాకరరావు, డ్వామా పిడి వెంకటరమణ, డిఎస్ఓ శివశంకరరెడ్డి, జడ్‌పి సిఇఓ సత్యనారాయణ, డిఆర్‌డిఎ పిడి కె శ్రీనివాసులు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ దొర తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో కదంతొక్కిన జర్నలిస్టులు




**ముదునూరి వెంకట సత్యనారాయణరాజు, ఏలూరు (రాజధాని వార్తలు) :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (ఎపిడబ్ల్యూజెఎఫ్) ఎపి బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (ఎపిబిజెఎ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రం ఏలూరులో ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇబ్బందులను, డిమాండ్‌లను కలెక్టర్ దృష్టికి తెస్తూ వినతిపత్రాన్ని డిఆర్‌వో కె ప్రభాకరరావుకు అందించారు. తొలుత జిల్లా సమాచారశాఖ కార్యాలయం వద్ద జిల్లానలుమూలల నుండి వచ్చిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అక్రిడిటేషన్ రెండవ జాబితాను ఆమోదించాలని, మొదటిజాబితాలో సవరణలకు అనుమతించాలని జిల్లా మండలస్థాయి జర్నలిస్టులలో అర్హులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని, హెల్త్‌కార్డుల ద్వారా గుర్తించిన ప్రైవేట్ ఆసుపత్రులలో నగదురహిత వైద్యచికిత్సను తప్పనిసరిగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు అందించాలని, సీనియర్ జర్నలిస్టులకు రూ 2వేలకు తక్కువకాకుండా ప్రతీనెలా పెన్షన్ ఇవ్వాలని కోరుతూ నినాదాలుచేశారు. అనంతరం ఏడి భాస్కరనరసింహంకు వినతి పత్రాన్ని ఇచ్చారు. తదుపరి జిల్లాకలెక్టర్ డా. కె భాస్కర్ క్యాంపుకు వెళ్లటంతో డిఆర్‌వో కె ప్రభాకరరావుకు వినతిపత్రం అందించి సమస్యలను వివరించారు. రామ్మోహనరావు మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్‌లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.యమ్ ఆనంద్, కార్యదర్శి కె.యస్ శంకరరావు, కోశాధికారి ఎస్‌డి జబీవుల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండా రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు టి నర్సింహం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె బాలశౌరి, ఎపిబిజెఎ జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మం, కార్యదర్శి నెల్సన్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ శాంతి, 6టివి జిల్లా రిపోర్టర్ రాజు, మెట్రోస్టాఫ్ రిపోర్టర్ కెవివి సుబ్రహ్మణ్యం, 6టివి కెమెరామెన్ పి నారాయణరావు తదితర పలు ఛానెళ్ల రిపోర్టర్లు, కెమెరామెన్లు, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చైర్మన్ రంగరాజుకు సన్మానం

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయగూడెంలోని స్వయంభూ శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయానికి నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఎన్నికైన దాత యిందుకూరి రంగరాజు (చంటిరాజు)ను జంగారెడ్డిగూడెంలో రాష్ట్ర మంత్రి పీతల సుజాత సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చైర్మన్ చంటిరాజు ఆధ్వర్యంలో మద్ది దేవాలయం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ప్రముఖ దేవాలయంగా అభివృద్ధి చెందాలని కోరారు. చంటిరాజుతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు ధూళిపాల ప్రభాకరరావు, తూటికుంట రాము తదితరులను కూడా సన్మానించారు. చంటిరాజును



సన్మానించిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, షేక్ ముస్తఫా, పెనుమర్తి తదితరులున్నారు.

# ప్రాణాలు హరిస్తున్న.. దూకుడు..

రెచ్చిపోతున్న బెజవాడ పోకిరీలు



విజయవాడలో రాత్రి 11 గంటలు దాటితే ఏలూరు, బందరు రోడ్డు, బిఆర్‌టిఎస్ రోడ్లలో యువత బైక్ రేసింగుల్లో యథేచ్ఛగా రెచ్చిపోతున్న పోకిరీలు పాల్గొంటున్నట్లు అర్థమవుతోంది. బైక్ రేసర్లు బరి తెగిస్తున్నప్పటికీ పోలీసులు అవలంభిస్తున్న మెతక వైఖరి వల్లే వారు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

మైనర్లు వాహనాలతో సంచారం విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 ఏళ్లకు తక్కువగా ఉండే యువతీ యువకులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నా అడ్డుకునే నాధుడే కరువయ్యాడు. కొందరు రవాణాశాఖ కార్యాలయంలో నకిలీ ఆధార్ కార్డులతో లైసెన్స్‌లు పొందినట్లు సమాచారం.







**రాజధాని,ప్రతినిధి - విజయవాడ :** ఇప్పటి వరకు హైదరాబాద్‌కు పరిమితమైన బైక్ రేసింగ్ కల్చర్ ఇప్పుడు బెజవాడకూ పాకింది. మోటారు బైక్ రేసింగ్‌లు నిర్వహణతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బైక్ రేసింగ్‌లు నిర్వహించే యువకులు తమకు విజయవాడలో ఎదురు లేదన్నట్లుగా ఏకంగా సోషల్ మీడియా ద్వారా తమ నెట్‌వర్క్‌ను ఎంచక్కా పెంచేసుకుంటున్నారు. ఇందుకోసం ఇంటర్‌నెట్ల ద్వారా ఫేస్‌బుక్‌లను సాధనంగా ఎంచుకుంటున్నారు. బైక్ రేసింగ్‌ల్లో పాల్గొనే వారిని ఆహ్వానిస్తూ వారి సంఖ్యను పెంచేసుకుంటున్నారు. ఇంతగా బరితెగించినా పోలీసుల నిఘా అంతంత మాత్రంగానే ఉంది. బైక్ రేసర్లు తమ విన్యాసాలను చిత్రీకరించేందుకు ప్రత్యేకంగా ఫోటోగ్రాఫర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నారంటే నగరంలో రేసర్ల హవా ఎలా నడుస్తుందో తెలిసిపోతుంది. ఇది బైక్ రేసింగ్ విన్యాసాలకు పరాకాష్టగా పేర్కొనవచ్చు. నగరంలోని అధికార పార్టీకి చెందిన ఎంఎల్ఎ పుత్రరత్నం బైక్ రేసింగ్‌లు చేస్తూ ఓ యువకుని మరణానికి కారణమయ్యాడని అప్పట్లో పత్రికలు ఘోషించాయి. ప్రజా సంఘాలతోపాటు నగర వాసులు గగ్గోలు పెట్టారు. నేడు బైక్ రేసింగ్‌లు మళ్లీ తెరమీదకు రావడం పోలీసులకు సవాల్‌గా మారింది. యువత గ్యాంగ్‌లుగా ఏర్పడి బైక్ రేసింగ్‌ల్లో పాల్గొంటున్నారు. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుమారు 10 గ్యాంగులకుపైగా ఉన్నట్లు సమాచారం. ఒక్కో గ్యాంగులో ఐదుగురు సభ్యులుగా ఉన్నట్లు తెలిసింది. ఈనెల 5న అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో బిఆర్‌టిఎస్ రోడ్డులో కొంత మంది యువకులు బైక్‌లను ర్యాష్‌గా డ్రైవ్ చేస్తూ వెళుతున్నారని పోలీస్ కంట్రోల్ రూమ్ 100 నెంబరుకు ఫోన్ సమాచారం వచ్చింది. పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేయడంతో రేసర్లు గుణదలవైపు పారిపోతూ హోంగార్డును తన చేతిలో ఉన్న రాయితో బలంగా కొట్టి పారిపోయారు. హోంగార్డు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ఇందుకు బాధ్యులైన వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో వించిపేటకు చెందిన షేక్ రసూల్, సలారుద్దీన్, సలార్, షేక్ ఆధిల్, షేక్ అజారుద్దీన్‌లను అరెస్టు చేశారు. నగరంలో బైక్ రేసింగులు నిర్వహించే వారికి అద్దెకు వాహనాలు ఇచ్చే వారు కూడా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

**బుల్లెట్లకు సైలెన్సర్లను తీసేస్తున్నారు :**

రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలకు సైలెన్సర్లను తొలగించి వాహనాలు నడుపుతుండటంతో వాహనం రోడ్డుపై వెళుతుందంటే పక్కన వెళ్లే వాహనదారులు హడలిపోతున్నారు. యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతోపాటు వంకర టింకరగా వెళుతుండడంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం నగరవాసులను వెంటాడుతోంది.

**చర్యలు తీసుకుంటాం : డిసిపి బాలరాజు**

నగరంలో బైక్ రేసింగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లా అండ్ ఆర్డర్ డిసిపి బాలరాజు పేర్కొంటున్నారు. నగరంలో నాలుగు గ్యాంగ్‌గా ఉన్నట్లు గుర్తించామన్నారు. 18 ఏళ్లు నిండని కళాశాల యువకులు డ్రైవింగ్ చేయకూడనే విషయాన్ని ప్రత్యేక డ్రైవ్ ద్వారా తెలియ జేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు కొని ఇవ్వడంతోనే సరిపోదని, పిల్లలు ఎలా ప్రవర్తిస్తున్నారనే విషయంపై నిఘా పెట్టాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు.

## విద్యార్థులకు నగదు, విద్యాసామాగ్రి పంపిణీ



**రాజధాని,ప్రతినిధి-జంగారెడ్డిగూడెం :** విద్యార్ధులకు ఉన్నత లక్ష్యాలు నిర్దేసించుకుని, కష్టపడి విద్యాభ్యాసం చేయాలని గుంటూరు జిల్లా ప్రణాళిక శాఖాధికారి దిద్దే శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని పొలమారు గ్రామంలో సమతా ఎడ్యుకేషన్ ట్రస్టు 20 వవార్షికోత్సవం సందర్భంగా భగవాన్ బుద్ధ సేవా కేంద్రం నందు నిర్వహించిన కార్యక్రమంలో సభాధ్యక్షులు తాడిపర్తి విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దళిత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు బొడ్డు విక్టర్‌బాబు.పాల్గొని మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన డా॥బి.ఆర్. అంబేద్కర్,వ్యాస రచన, కవితలు పదాలు నిర్వహించి, విజేతలకు నగదు పురస్కారం, అభినందన సత్కారం చేస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపల్లి రామకృష్ణ, ఆశిష్ విక్టర్, గొల్ల రామకృష్ణా, వడ్లమూడి ప్రదీప్,భారత్ పాల్గొన్నారు. విజేతలు : యు.యన్ (పెనుగొండ) కాపర లక్ష్మీ సరోజ రెడ్డి (జంగారెడ్డి గూడెం) కె.సాంబశివరావు (తణుకు యన్. రత్నాజీ (చాగుల్లు) భారత్ చంద్ర టి.బేబి సరోజిని కె. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ నేతలకు శివశ్రీ అభినందనలు



చైర్మన్‌గా నియమితులైన సింహాద్రి కనకారావు, డైరెక్టర్ దశరధాచారి

**రాజధానిప్రతినిది :** విజయవాడ ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్‌గా సింహాద్రి కనకారావు నియమితులయ్యారు, కనకారావు నియామకం పట్ల ఎపి విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి, పశ్చిమ గోదావరిజిల్లా అధికార ప్రతినిధి అప్పలబత్తుల శివకేశవరావు (శివశ్రీ) శనివారం ఓ ప్రకటనలో అభినందించారు. డైరెక్టర్లుగా ఎన్నికైన గోడి నరిసింహాచార్యులు, దశరధాచారి, బంగారు వెంకటేశ్వర్లు తదితర సభ్యులను ఆయన అభినందించారు. ఫెడరేషన్ పాలకవర్గాన్ని నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా శివశ్రీ ధన్యవాదాలు తెలిపారు. ఫెడరేషన్ ద్వారా రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ సోసైటీలకు త్వరితగతిన లబ్ది చేకూరే విధంగా,విశ్వబ్రాహ్మణుల సాంప్రదాయ వృత్తుల పరిరక్షణ అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషిచేయగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాయపూడిలో దోమల నిర్మూలనకు చర్యలు!

**రాజధాని,ప్రతినిధి- తుళ్ళూరు :** మండల పరిధిలోని రాయపూడిలో దోమల నిర్మూలనకు పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టారు.గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతంలో దోమలను నిర్మూలించేందుకు పంచాయితీ, వైద్య శాఖాధికారులు సంయుక్తంగా చర్యలకు ఉపక్రమించారు. మడ్డి ఆయిల్‌ను ఊక(వరిపొట్టు)ను నానబెట్టి వాటిని బంతులుగా చేసి ఎక్కడైతే నీరు నిలిచి ఉందో ఆ ప్రదేశంలో జారవవిడిచారు.తుళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమాదేవి మాట్లాడుతూ ఇవి దోమల గుడ్లు (లార్వా)ను నిర్వీర్యం చేస్తాయని కొత్తగా దోమలు ఉత్పత్తి కావని చెప్పారు.రాయపూడి గ్రామపంచాయితీ పరిధిలో 60 ఊకబంతులను నీటినిల్వ గుంతల్లో ఉంచుతున్నామని చెప్పారు. కార్యదర్శి వెంకటప్పయ్య, లక్ష్మీ నారాయణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

– మంత్రి పైడికొండల మాణిక్యాలరావు



**రాజధాని,ప్రతినిధి-తాడేపల్లిగూడెం :** విద్యలో రాణించి నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడే లక్ష్యాన్ని సాధించవచ్చని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు విద్యార్థులకు హితబోధ చేశారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆడిటోరియంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన "వాసవీ సరస్వతీ పథకం" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు రూ.5లక్షల విలువ గల నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి దేశ నాయకులను గురించి చక్కగా వివరించిన సుప్రజ అనే 10 వతరగతి విద్యార్థినికి రూ.500లు అందించారు. పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న వాసవీక్లబ్ నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నిమ్మగడ్డ బాలాజీ, వాసవీక్లబ్ ప్రెసిడెంట్ యస్. వైకుంఠం, నూతన అధ్యక్షులు ఓబివి శెట్టి నటరాజ్,కోశాధికారి పి.వెంకటేశ్వరరావు, ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అమరావతిలో ప్రభుత్వ క్వార్టర్ల నిర్మాణానికి ప్లాన్లు సిద్ధం

- 12వేల క్వార్టర్ల నిర్మాణానికి ప్రతిపాదన
- 7 కేటగిరీలుగా నిర్మాణం
- న్యాయమూర్తులు, సీనియర్ అధికారులకు మాత్రమే డూప్లెక్స్ హౌస్‌లు
- మిగిలినవారందరికీ జీ౦9 అపార్ట్ మెంట్లు
- హౌసింగ్ బోర్డు నుంచి ముగ్గురు అధికారుల నియామకం

**రాజధాని,ప్రతినిధి- విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయ సిబ్బంది నూతన రాజధాని అమరావతికి తరలివస్తున్న నేపథ్యంలో వారికి క్వార్టర్లు నిర్మించేందుకు సీ.ఆర్.డి.ఏ. తగిన చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, గెజిటెడ్ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నపళంగా ఇక్కడికి రావాలంటే వారికి గృహ వసతి కల్పించవలసిన అవసరం ఉంది. రాజధానిని కొత్తగా నిర్మిస్తున్నందున, ఇక్కడ క్వార్టర్స్ తోపాటు ఇతర సౌకర్యాలు ఏమీ లేవని హైదరాబాద్ నుంచి వెంటనే రావడానికి కొందరు ఉద్యోగులు ఆసక్తి చూపడంలేదు. ఈ పరిస్థితులలో ఉద్యోగులలోని సందేహాలను పారదోలేవిధంగా క్వార్టర్స్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. 12వేల క్వార్టర్లు శరవేగంగా నిర్మించడానికి గృహనిర్మాణ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఓ పక్క రాజధాని నిర్మాణ ఒప్పందాలు శరవేగంగా జరుగుతున్నాయి. మరో పక్క ప్రభుత్వ గృహాల (క్వార్టర్ల) నిర్మాణానికి సి.ఆర్.డి.ఏ. ప్లాన్లను సిద్ధం చేసింది. ఈ గృహ నిర్మాణ ప్లాన్లను రూపొందించడంలో ఏపి హౌసింగ్ బోర్డుకు చెందిన ముగ్గురు ఇంజనీర్లు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. వెలగపూడిలో తాత్కాలిక రాజధాని నిర్మాణం పూర్తి అయితే ఇక ప్రధాన రాజధాని నిర్మాణంపైనే ప్రభుత్వం, సి.ఆర్.డి.ఏ. దృష్టి కేంద్రీకృతమవుతుంది. న్యాయమూర్తులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, దాదాపు 12వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మించవలసి ఉంది. అందరికి 7 కేటగిరీలుగా గృహాలు నిర్మించడానికి సి.ఆర్.డి.ఏ. ప్రతిపాదనలు సిద్ధం చేసింది. క్వార్టర్స్ విషయంలో భయాందోళనలు వ్యక్తం చేస్తున్న ఉద్యోగులకు ఇది ఊరట కలిగించే అంశం. న్యాయమూర్తులు, సీనియర్ ఐఏఎస్ అధికారులకు మాత్రమే డూప్లెక్స్ హౌస్‌లు నిర్మిస్తారు. మిగిలినవారందరికీ జీ౦9 పద్ధతిలో అపార్ట్ మెంట్లు నిర్మిస్తారు. అంటే సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్ కాక 9 ఫ్లోర్లు ఉంటాయి. సి.ఆర్.డి.ఏ. ప్రతిపాదించిన ప్లాన్ల ప్రకారం న్యాయమూర్తులు, ఉన్నత న్యాయాధికారులు, ఆల్‌ఇండియా సర్వీస్ కు చెందిన సీనియర్ అధికారుల కోసం 3500 అడుగుల ప్లింత్ ఏరియాతో డూప్లెక్స్ హౌస్ లు నిర్మిస్తారు. ఇక మిగిలినవారు అందరికీ జీ౦9 అపార్ట్ మెంట్లలో ఫ్లాట్లు కేటాయిస్తారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల నివాసం ఉండే అపార్ట్ మెంట్లలో 3500 అడుగుల ప్లింత్ ఏరియా గల ఫ్లాట్లు ఉంటాయి. ఆల్‌ఇండియా సర్వీస్ జూనియర్ అధికారులు, అన్ని శాఖల హెడ్స్ కోసం మూడు వేల అడుగుల ప్లింత్ ఏరియా ఫ్లాట్లతో అపార్ట్ మెంట్స్ నిర్మిస్తారు. గజిటెడ్ అధికారులు ఉండే క్వార్టర్ల ప్లింత్ ఏరియా 1800 అడుగులు ఉంటుంది.

నాన్ గజిటెడ్ అధికారుల కోసం 1200 అడుగుల ప్లింత్ ఏరియాతోనూ, మిగిలిన నాలుగవ తరగది ఉద్యోగులు అందరి కోసం 800 అడుగుల ప్లింత్ ఏరియా గల ఫ్లాట్లతో అపార్టుమెంట్లు నిర్మించాలని సి.ఆర్.డి.ఏ. ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందుకు కావలసిన నాలుగు బెడ్ రూములు, మూడు బెడ్ రూముల డూప్లెక్స్ హౌస్ లు, మూడు బెడ్ రూములు, రెండు బెడ్ రూముల ఫ్లాట్లతో అపార్ట్ మెంట్ల ప్లాన్లు రూపొందించింది. ఈ ప్లాన్లకు పరిపాలనాపరమైన ఆమోదం లభించవలసి ఉందని సీ.ఆర్.డి.ఏ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మల్లికార్జున రావు చెప్పారు.

## బీసీ కార్పొరేషన్లకు నిధులు

**రాజధాని, ప్రతినిధి- విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో బడుగు బలహీనవర్గాలకు అన్ని విధాలుగా చేయోత నందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. 1974లో బీసీ సహకార ఆర్థిక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం ఆ తర్వాత బీసీ కులాలకు సంబంధించి బీసీ వెలేరే్ శాఖ దృష్టిసారించింది. ఆంధ్రప్రదేశ్ సహకార ఆర్థిక కార్పొరేషన్ కు అనుబంధంగా జిల్లా బీసీ సర్వీస్ కోపరేటివ్ సొసైటీలను 1975లో ఏర్పాటు చేయడం జరిగింది. బీసీల్లో ఉన్న పేద ప్రజల కోసం బీసీ కార్పొరేషన్ రెండు పథకాలను అమలు చేస్తంది. మార్జిన్ మనీ, బీసీ అభ్యుదయ యోజన పేరుతో రెండు పథకాలతో సబ్సిడీకి రుణాలను అందిస్తోంది.

మార్జిన్ మనీ స్కీము గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్దేశించింది. బీసీ అభ్యుదయ యోచన పథకం పట్టణ ప్రాంత ప్రజలకు చెందినది. ఈ రెండు కార్యక్రమాల కింద రూ. 2 లక్షల వరకు రుణ పొందే వీలు కల్పిస్తున్నారు. యూనిట్ మొత్తాన్ని రూ. 2లక్షలుగా నిర్ణయించి 50% వరకు సబ్సిడీ లభిస్తుంది. బ్యాంకు లోను 50 వరకు అందుతుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో నివశించేవారి ఏడాది ఆదాయం రూ. 60 వేలకు మించని వారు ఈ పథకానికి అర్హులు. ఇక పట్టణ ప్రాంతాల్లో మార్జిన్ మనీ పథకం కింద అందించే బీసీ అభ్యుదయ యోచన పథకం లబ్ధిదారుల ఆదాయం రూ. 75 వేలకు మించకుండా ఉండాలి. రుణాలు పొందేవారు వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలు, పశుసంవర్ధక రంగంలోనూ, చిన్నతరహా నీటిపారుదల రంగాలను ఎంచుకోవాల్సి ఉంటుంది.

వీటితోపాటు బడుగు జనాని కోసం ప్రభుత్వం చంద్రన్న బీసీ స్వయం ఉపాధి సెలబ్రేషన్స్ (రుణమేళా) కార్యక్రమం ద్వారా అనేక మందికి రుణాలను మంజూరు చేస్తోంది. ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తుంది. చంద్రన్న బీసీ స్వయం ఉపాధి పథకం కింద రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 2015-16కు గాను, 36,548 మంది లబ్ధిదారులకు రూ. 126.27 కోట్లను సబ్సిడీ రూపంలో అందించడం జరిగింది. దీనికి సంబంధించి గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో రుణమేళాలను నిర్వహించారు.

చంద్రన్న బీసీ స్వయం ఉపాధి ఉత్సవాల్లో అనంతపురం జిల్లాలో 3500 మంది లబ్ధిదారులు హాజరయ్యారు. 100 వస్తువులను లబ్ధిదారులకు అప్పగించడం జరిగింది. రూ. 20 కోట్లను లబ్ధిదారులకు అందించడమైంది. ఇక గుంటూరు జిల్లాలో 1758 మంది లబ్ధిదారులు హాజరుకాగా, రూ. 11.67 కోట్లు మొత్తాన్ని లబ్ధిదారులకు అందించడం జరిగింది. 70 రకాల వస్తువులను వారికి అందించారు. ఇక నెల్లూరు జిల్లాలో 1084 మంది లబ్ధిదారులకు రూ. 7.01 కోట్లు కేటాయించారు. 65 రకాల వస్తువులను అందించారు. ఇక కర్నూలు జిల్లాలో 1564 మంది లబ్ధిదారులకు రూ. 12.20 కోట్ల మొత్తాన్ని కేటాయించారు. 60 రకాల వస్తువులను అందజేశారు.

**ఇవి కాకుండా...** ఏపీ బీసీ కోపరేటివ్-ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, మరో రెండు పథకాలతో రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. మార్జిన్ మనీ, బీసీ అభ్యుదయ యోజన పథకాలు ద్వారా పేదలకు సబ్సిడీతో రుణాలను మంజూరు చేస్తున్నాయి. 2015-16 సంవత్సరానికి గాను బీసీ అభ్యుదయ యోజన, మార్జిన్ మనీ పథకాల కింద 69, 176 మంది లబ్ధిదారులకు రూ. 380 కోట్ల కేటాయించాలని నిర్ణయించారు. ఈ మొత్తంలో రూ. 190 కోట్ల మేర సబ్సిడీ రూపంలో లబ్ధిదారులకు చేయూత లభిస్తుంది. 2015-16 ఏడాదికి గాను లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

2015-16 సంవత్సరానికి గాను 10 బీసీ ఫెడరేషన్ల ద్వారా ఆయా వర్గాల ప్రజలకు రూ. 192.19 కోట్లను మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ పథకాల కోసం ఇప్పటికే 45834 మంది దరఖాస్తు చేసుకోగా, రుణమంజూరు ప్రక్రియ కొనసాగుతోంది.

## భావకవి గుర్రం జాషువా

**( జూలై 24 జయంతి సందర్భంగా )**

ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించి, ఆ కారణంగా అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువాబీ ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు

**జీవిత విశేషాలు :** జాషువా 1895, సెప్టెంబర్ 28 న వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ లో జన్మించాడు. తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారు. తండ్రి యాదవ, తల్లి మాదిగ, ఈ ఒక్క విషయం చాలు, మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కోడానికి. బాల్యం వినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగింది. చదువుకోడానికి బడిలో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు, తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు..అయితే జాషువా ఊరుకొనేవాడు కాదు, తిరగబడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసుకున్నాడు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పనిచేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పని చేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పనిచేసాడు.



ఒకసారి వినుకొండలో జరిగిన ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదివాడు. తక్కువ కులం వాడిని సభలోకి ఎందుకు రానిచ్చారంటూ కొందరు ఆయనను అవమానించారు. ఆయనకు జరిగిన అవమానాలకు ఇది ఒక మచ్చు మాత్రమే. అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, క్రైస్తవుడై ఉండీ, హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను నిరసించారు. ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964లో ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలిలో సభ్యత్వం లభించింది. 1971 జూలై 24న గుంటూరులో గుర్రం జాషువా మరణించాడు.

**సాహితీ వ్యవసాయం :** చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బొమ్మలు గీయడం, పాటలు పాడడం చేసేవాడు. బాల్య స్నేహితుడూ, తరువాతి కాలంలో రచయితా అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమఛాస్త్రి వద్ద మేఘసందేశం, రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు.

**వాటిలో ప్రముఖమైనవి:** గబ్బిలం (1941) ఆయన రచనల్లో సర్వోత్తమమైనది. కాళిదాసు మేఘసందేశం తరహాలో సాగుతుంది. అయితే ఇందులో సందేశాన్ని పంపేది యక్షుడు కాదు. ఒక అంటరాని కులానికి చెందిన కథానాయకుడు తన గోడును కాశీ విశ్వనాథునికి చేరవేయమని గబ్బిలంతో సందేశం పంపడమే దీని కథాంశం. ఎందుకంటే గుడిలోకి దళితునకు ప్రవేశం లేదు కాని గబ్బిలానికి అడ్డు లేదు. కథానాయకుడి వేదనను వర్ణించిన తీరు హృదయాలను కలచివేస్తుంది.

1932లో వచ్చిన ఫిరదౌసి మరొక ప్రధాన రచన. పర్షియన్ చక్రవర్తి ఘజనీ మొహమ్మద్ ఆస్థానంలో ఉన్న కవి ఫిరదౌసి. అతనికి రాజుగారు మాటకొక బంగారు నాణెం ఇస్తానని చెప్పగా ఆ కవి పది సంవత్సరాలు శ్రమించి మహాకావ్యాన్ని వ్రాశాడు.

**బిరుదులూ, పురస్కారాలూ :** జాషువా తన జీవితకాలంలో ఎన్నో బిరుదులు, పురస్కారాలు అందుకున్నాడు. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి కాలికి గండపెండేరం తొడిగి ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను అన్నాడు. అది తనకు లభించిన అత్యున్నత పురస్కారంగా జాషువా భావించాడు.

ఎన్నో బిరుదులు, సత్కారాలు అందుకున్నాడాయన. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ - నవయుగ కవిచక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్‌గా ప్రసిద్ధుడయ్యాడు. పద్మభూషణ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, క్రీస్తుచరితకు 1964లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 1970 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి కళాప్రపూర్ణ మొదలైన పురస్కారాలు అందుకున్నాడు.

**పుస్తకాలు**

విశాలాంధ్ర ప్రచురణాలయం 4 సంపుటాల్లో జాషువా రచనలను ప్రచురించింది.

1వ సంపుటం: గబ్బిలం

2వ సంపుటం: స్వప్నకథ, పిరదౌసి, ముంతాజ్ మహల్, కాందిశీకుడు, బాపూజీ, నేతాజీ

3వ సంపుటం : స్వయంవరం, కొత్తలోకం, ,క్రీస్తు చరిత్ర, ముసాఫరులు, నా కథ రెండు భాగాలు.






# యాత్రికుల కోసం 74 ఘాట్లు



**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** ప్రజలు, ప్రజా ప్రతినిధులు , అధికార్లు సమన్వయంతో "టీం కృష్ణా " గా ఏర్పడి కృష్ణా పుష్కరాలు విజయవంతం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ బాబు.ఎ పిలుపునిచ్చారు. పుష్కర ఏర్పాట్లు ప్రజలు తెలుసుకునేందుకు ఘాట్ల ఏర్పాట్లుపై సమగ్ర సమాచారం అందించారు.

**పుష్కర ఘాట్లు :** జిల్లా మొత్తంలో 74 స్నానఘట్టాలు (ఘాట్లు) వున్నాయి. విజయవాడ నగరంలో 6 ఘాట్లుండగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 68 ఘాట్లున్నాయి. యాత్రికుల రద్దీవి దృష్టిలో వుంచుకుని వీటిని నాలుగు కేటగిరిలుగా విభజించడం జరిగింది. ఒక లక్ష పైబడిన సంఖ్యలో పుష్కర యాత్రికులు పవిత్రస్నానం ఆచరించే స్నానఘట్టాలను ఎ- ప్లస్ కేటగిరిలో వుంచారు. ఇటువంటివి మొత్తం ఏడు ఉన్నాయి. విజయవాడ నగరంలోని భవాని, పున్నమి, దుర్గా, కృష్ణవేణి, పద్మావతి స్నానఘట్టాలు, ఇబ్రహీంపట్నం మండలంలోని పవిత్రసంగమం, ఫెర్రీ ఘాట్లు, ఎ- ప్లస్ కేటరిగిలోకి వస్తాయి. జగ్గయ్యపేట మండలంలోని ముక్త్యాల, వేదాద్రి ఘాట్లు, విజయవాడలోని విజయకృష్ణా ఘాట్లు ఎ కేటగిరిలోకి వస్తాయి. ఈ ఘాట్లలో 50 వేల నుంచి లక్ష వరకు పుష్కర యాత్రికులు పుష్కర స్నానాలు చేస్తారని అంచనా. జగ్గయ్యపేట మండలంలోని గుడిమెట్ల ఘాట్ 1, గుడిమెట్ల ఘాట్ 2 , మోపిదేవి మండలం పెద కళ్లేపల్లి ఘాట్, కోడూరు మండలం హంసలదీవి ఘాట్‌లను బి - కేటగిరి ఘాట్లుగా నిర్ధారించారు.

వీటిలో 10 వేల నుంచి 50 వేల వరకు యాత్రికులు పుణ్యస్నానాలు ఆచరిస్తానని అంచనా. మిగిలిన 10 వేల కంటే తక్కువ మంది పుణ్యస్నానాలు ఆచరించే ఘాట్లు 39 వీటిని సి - కేటగిరి ఘాట్లుగా గుర్తించడం జరిగింది. ఒక వెయ్యిమంది లోపు పుణ్య స్నానాలు ఆచరించే ఘాట్లు 21 వున్నాయి. వీటిని స్థానిక ఘాట్లుగా గుర్తించాలి.

విజయవాడ నగరంలోని స్నానఘట్టాల్ని ప్రకాశం బ్యారేజి ఎగువన వున్నవి. దిగువన వున్నవి అని విభజించారు. ప్రకాశం బ్యారేజి దిగువ వున్న ఘాట్లు రెండు.

**1. పద్మావతి ఘాట్ :** ఇది పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ముందు నుంచి రైల్వే బ్రిడ్జి వరకు విస్తరించి వుంది. దీని పొడవు 1.1 కి.మీ

**2. కృష్ణవేణి ఘాట్ :** రైల్వే బ్రిడ్జి నుంచి ప్రకాశం బ్యారేజి వరకు విస్తరించిన ఘాట్ ఇది. దీని పొడవు 750 మీటర్లు ఈ రెండు ఘాట్లకు ప్రకాశం బ్యారేజి స్లూయిస్ నుంచి, పదిమీటర్ల వెడల్పున ఒక ప్రత్యేక కాలువ త్రవ్వడం జరిగింది. ఈ కాల్వ ద్వారా బ్యారేజి నుంచి నిరంతరంగా నీటిని వదలడం జరుగుతుంది. ఎప్పుడూ 4 అడుగుల లోతున శుభ్రమైన నీరు ప్రకాశం బ్యారేజి నుంచి నిరంతరం ప్రవహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వృద్ధులు , వికలాంగులు కోసం ఇక్కడ జల్లు స్నానం ( షవర్‌బాత్) ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది.

**ప్రకాశం బ్యారేజీ ఎగువ వున్న ఘాట్లు 3 అవి.**

**1) దుర్గాఘాట్ :** ప్రకాశం బ్యారేజి నుంచి , కనకదుర్గ అమ్మవారి గాలిగోపురం వరకు ఇది విస్తరించవున్నది. దీని పొడవు 325 మీటర్లు. గతంలో దీని పొడవు 160 మీట్లుగా వుండేది. దీని పొడవును రెండింతలు చేయడం జరిగింది. ఈ ఘాట్ లో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు మునక వేసేందుకు 25 మీటర్లు వెడల్పు వున్న చప్టాలు నిర్మించడం జరిగింది. ఇందువల్ల ఈ ఘాట్‌లో స్నానాలు ఆచరించే సామర్థ్యం రెట్టింపైంది.

ఈ ఘాట్ వద్ద ప్రత్యేకంగా అభివృద్ధి పరిచిన మోడల్ గెస్ట్ హౌస్‌లో కమాండెంట్, కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తారు. 16 వందల సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాల సహాయంతో జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్లతో పాటు, గుంటూరు , కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్లలో ప్రతిక్షణం జరుగుతున్న దృశ్యాల్ని కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించడం జరుగుతుంది. పుష్కర విధులు నిర్వహించే ముఖ్య అధికార్లకు, వెయ్యి వైర్‌లెస్ సెట్లు సరఫరా చేసి , నిరంతర కమ్యూనికేషన్ నెట్‌వర్కు ఏర్పాటు చేస్తారు. ప్రతి ఒక్క కెమెరాకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అనుసంధానించి ప్రధాన ఘాట్లు, పుష్కర నగర్లు, రైల్వే, బస్ స్టేషన్ల నుంచి తరలివచ్చే భక్తుల సంఖ్యను లెక్కించే ఏర్పాట్లు చేశారు.

**2) పున్నమి ఘాట్ :** విజయడైరి 'ఇన్ టెక్ వెల్ ' నుంచి పున్నమి రెస్టారెంట్ గోడ వరకు విస్తరించిన ఈ ఘాట్ పొడవు 400 మీటర్లు.

**3) భవాని ఘాట్ :** పున్నమి రెస్టారెంట్ గోడనుంచి గొల్లపూడి వరకు విస్తరించిన ఈ ఘాట్ 70 పొడవు 700 మీటర్లు.

భవాని ఘాట్ వద్ద 1.1 కి.మీ నదికి అభిముఖంగా తీర ప్రాంతం అభివృద్ధి (రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు) చేపడుతున్నారు. వంద ఎకరాల స్థలంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు కూర్చొనేందుకు వీలుగా పలుచర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రాంతం పుష్కరాల అనంతరం నగర ప్రజలకు , ఆహ్లాదం కలిగించే వేదిక కానుంది.

ఈ ఘాట్‌ల పై భాగంలో ఇబ్రహీం పట్నం మండలంలో పవిత్రసంగమం వద్ద రెండు కొత్త ఘాట్లు ఏర్పడ నున్నాయి.

**1) పవిత్ర సంగమం ఘాట్ :-** పోలవరం కుడి ప్రధాన కాల్వ నుంచి గోదావరి నీటిని కృష్ణమ్మకు కలిపే బుడమేరు డై వర్షన్ కెనాల్ (బి.డి.సి) వద్ద కొత్తగా 250 మీటర్ల పొడవైన ఘాట్ నిర్మించడం జరుగుతోంది.

ఈ ఘాట్ దాటిని వెంటే నదితీరంలో " హారతీ పెవిలియన్ " వృత్తాకారంలో నిర్మించడం జరుగుతోంది. ఇక్కడి నుంచే కృష్ణమ్మకు హారతి ఇవ్వడం జరుగుతుంది.

**2) ఫెర్రి ఘాట్ :** హారతి పెవిలియన్ దాటిన తర్వాత 750 మీటర్ల పొడవైన ఫెర్రీఘాట్ నిర్మాణం జరుగుతోంది. ఇబ్రహీంపట్నం సర్కిల్ నుంచి పవిత్ర సంగమం సుమారు 1.6 కి.మీ పొడవైన 4 లైన్ల రోడ్డును కొత్తగా నిర్మించడం జరుగుతోంది.

పవిత్ర సంగమం వద్ద వున్న 25 ఎకరాల స్థలంలో రాష్ట్రం, దేశంలోని ప్రసిద్ధమైన 14 దేవాలయాల నమూనాలను నిర్మిస్తున్నారు. భక్తుల కోసం పుష్కర నగర్‌లు, ఇతర సౌకర్యాలు సమకూరుస్తున్నారు.



ప్రకాశం బ్యారేజీ వద్ద ఘాట్ నిర్మాణ పనులు



## పుష్కరఘాట్లను పరిశీలించిన కలెక్టర్ బాబు.ఎ

**రాజధాని,ప్రతినిధి - విజయవాడ :** దుర్గాఘాట్ నిర్మాణంలో భాగంగా ఘాట్‌లోనికి 4 మీటర్ల వెడల్పున ర్యాంపు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ బాబు ఎ సూచించారు. స్థానిక పుష్కరఘాట్ల పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సోమవారం రాత్రి ఆయన పద్మావతి, కృష్ణవేణి, దుర్గాఘాట్లను సందర్శించి పలు ఆదేశాలు జారీచేశారు. దుర్గాఘాట్ వద్ద అత్యంత రద్దీ ఉండే అవకాశం ఉన్న దృష్ట్యా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వీలుగా ర్యాంపు వంటి నిర్మాణం అవసరమౌతుందని కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మోడల్‌గెస్ట్‌హౌస్ ముందుభాగంలో మెట్లను అనుకొని ర్యాంపు నిర్మించేందుకు అవసరమైన ఆదేశాలు కలెక్టర్ జారీచేశారు. మోడల్‌గెస్ట్‌హౌస్ సుందరీకరణలో భాగంగా నదీ తీరాన్ని మరుగుపరచే ఎటువంటి నిర్మాణం లేకుండా డిజైన్‌లో శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. దుర్గాఘాట్ వద్ద 'హైమాస్ట్' దీపాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని డిస్కం అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కె.ఎల్.రావు సమాధి ప్రాంతాన్ని ప్రస్తుతం ఉన్నట్లుగానే ఉంచి మొక్కలతో అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రధాన కంట్రోల్‌రూమ్ మోడల్ గెస్ట్‌హౌస్‌లో ఎర్పాటు చేయనున్న దృష్ట్యా రెండతస్థులను నెలాఖరునాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కృష్ణలంక ప్రాంతంలో నిర్మిస్తున్న సబ్‌వే పనులు అనుకున్న వేగంతో సాగకపోవడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆటంకంగా ఉన్న గడ్డర్లను యుద్ధప్రాతిపదికపై తొలగించాలన్నారు.

## పుష్కర యాత్రికుల పట్ల ఆప్యాయతతో మెలగండి

### - మంత్రులు చినరాజప్ప, దేవినేని ఉమా

**రాజధాని,ప్రతినిధి-విజయవాడ :** కృష్ణాపుష్కరాలను ప్రతి ఒక్కరు తమ ఇంటిలో జరుపుకునే పండుగలా యాత్రికుల పట్ల ఆప్యాయత చూపిస్తూ చరిత్రలో గుర్తించుకునే విధంగా నిర్వహించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంశాఖ మాత్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప అన్నారు. నగరంలోని జలవనరులశాఖ అవరణలో మంగళవారం జిల్లాకు చెందిన ప్రముఖులు, స్వచ్ఛంధ సంస్థలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణాపుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. గత గోదావరి పుష్కరాలలో అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి లోపాలకు తావులేకుండా తొలినాటి నుండి సమీక్షాసమావేశాలు నిర్వహిస్తూ అధికారులకు పలు ఆదేశాలు ఇస్తున్నారన్నారు. పుష్కరాలను ప్రతి ఒక్కరు తమ ఇంటిలో జరుపుకునే పండుగలా భావించి పుష్కర యాత్రికుల పట్ల అప్యాయతతో కూడిన సేవలు అందించాలన్నారు. పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని, గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల నుండి అందరి సహకారంతో పుష్కరాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. శాసనసభ డిప్యూటి స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఆతిధ్యానికి పెట్టింది పేరు విజయవాడ నగరమని, పుష్కరాలలో యాత్రికులకు భోజనవసతి కల్పించి ప్రతి ఇల్లు అన్నసత్రంగా మారాలన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో 27 పుష్కరఘాట్లు ఉన్నాయని, శ్రీకాకుళం , ఆంధ్రమహావిష్ణువు పుణ్యక్షేత్రంతో పాటు అనేక పుణ్యక్షే త్రాలు, సాగరసంగమంలో ఎక్కువమంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున యాత్రికులను దృష్టిలో ఉంచుకుని ప్రముఖులు ఆతిధ్యానికి ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయశాఖమాత్యులు, జిల్లా ఇంఛార్జ్ మంత్రి వర్యులు ప్రత్తిపాటిపుల్లారావు మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో సమిష్టిగా చరిత్రలో మిగిలిపోయే విధంగా పుష్కరాలు నిర్వ హించాలన్నారు. పుష్కరాలకే 1300 కోట్ల రూపాయల నిధులతో పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. ఏ ఒక్క మతానికి పుష్కరాలు చెందినవి కాకుండా అన్ని మతాల వారు పాల్గొనాలన్నారు. పనులలో నాణ్యతా ఉండే విధంగా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అధికారులు నాణ్యతా ప్రమాణాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. దాదాపు మూడున్నర లక్షల మంది పుష్కర యాత్రికులు వస్తారన్నఅంచనా ఉందన్నారు.




## దేశభక్తులకు పుట్టినిల్లు బెజవాడ

**రాజధాని,ప్రతినిధి- విజయవాడ :** 20వ శతాబ్ది ఆరంభంలో బెజవాడ చిన్న పట్టణమే ఆయినా రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించియావద్భారత దేశం దృష్టిని ఆకర్షించింది. దేశభక్తిలోను, స్వాతంత్ర్య పోరాటంలోను, త్యాగంలోను విజయవాడ పౌరులు ఎవరికి తీసిపోరని నిరూపించుకున్నారు. 1905లో వందేమాతరం ఉద్యమంలో గాడిచర్ల హరి సర్వోత్తమరావు, అయ్యదేవరకాళేశ్వరరావు, గొల్లపూడి సీతా రామశాస్త్రి, ప్రభృతులు ప్రముఖపాత్ర వహించారు. స్వదేశీ వ్రత దీక్ష పూని విదేశీ వస్తు బహిష్కరణోద్యమం ప్రచారం చేశారు. 1907 బిపిన్ చంద్రపాల్ బెజవాడ వచ్చి తన గంభీరోపన్యాసంతో పౌరుల్ని ఉత్తేజితుల్ని చేశారు. గారిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఇక్కడ స్వరాజ్య పత్రికను నెలకొల్పి ఆంధ్రుల్లో రాజకీయ చైతన్యం పెంపొందింప చేయడానికి కృషి చేశారు. హోంరూల్ ఉద్యమ ప్రచారంలో భాగంగా అని బిసెంట్ బెజవాడ వచ్చి చేసిన గంభీరోపన్యాసం ఫలితంగా దివ్య జ్ఞాన సామాజికులంతా జాతీయోద్యమంలో చేరారు. 1919లో మహాత్మాగాంధీ మొదటిసారి బెజవాడ వచ్చారు. విజయవాడ రాజకీయ చరిత్రలో అత్యంత ప్రముఖ ఘట్టం. 1921 మార్చిలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం జరగడం. ఇది విజయవాడ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖింపదగింది. ఇప్పటి ఆంధ్ర జింఖానా ప్రాంతంలో సభ జరిగింది. ది బెజవాడ ప్రోగ్రాం అనబడే నిర్మాణ కార్యక్రమం ఇక్కడ రూపొందించబడి విజయవంతమైంది. దీనిలో తిలక్ స్వరాజ్య నిధికి కోటి రూపాయలు వసూలు, 20 లక్షల రాట్నాల పునర్వ్యవస్థీకరణ, జాతీయ విద్యాలయాల స్థాపన, ప్రభుత్వ పదవులకు రాజీనామా, విదేశీ వస్త్ర బహిష్కారం ఈ కార్యక్రమంలో ముఖ్యాంశాలు. ఈ సందర్భంలోనే శ్రీ పింగళివెంకయ్యగారు సమర్పించిన జాతీయ పతాకం నమూనా ఆమోదించబడింది.

1930 జూన్ 21న ప్రభుత్వం ఆంధ్రరత్న భవనాన్ని స్వాధీనం చేసుకొని సత్యాగ్రహులపై లాఠీఛార్జి చేసి వారిని వెళ్లగొట్టింది. 1932లో కూడా మళ్ళీ ఉప్పు సత్యాగ్రహం జరిగింది. కాట్రగడ్డ మధుసూధనరావు, కాకుమాను లక్ష్మయ్య చౌదరి, గెల్లి రాజగోపాలం, అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతులు ఈ సందర్భంగా అరెస్టయ్యారు.







## పుష్కరాలకు 202 ప్రత్యేక రైళ్లు

### - మరికొన్ని రైళ్లకు 2వేల అదనపు కోచ్‌లు
### - రైల్వే జీఎం రవీంద్రగుప్తా వెల్లడి

**రాజధాని ప్రతినిధి, (విజయవాడ) :** రానున్న కృష్ణా పుష్కరాలకు తరలివచ్చే రైల్వే ప్రయాణికుల కోసం అదనపు సౌకర్యాలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్ళు నడపనున్నట్టు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ రవీంద్రగుప్తా తెలిపారు. విజయవాడతో పాటు సమీపంలోని రాయనపాడు, కృష్ణాకెనాల్, మధురా నగర్, రామవరప్పాడు, గుణదల రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. విజయవాడ-ధర్మవరం ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభోత్సవానికి విజయవాడకు వచ్చిన ఆయన కృష్ణా పుష్కరాలకు రైల్వే చేపట్టిన అభివృద్ధి పనులను డీఆర్ఎం అశోక్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. రాయనపాడు, కృష్ణాకెనాల్, మధురానగర్, రామవర్ప పాడు, గుణదల రైల్వే స్టేషన్లను సందర్శించారు. విజయవాడ రైల్వేస్టేషన్ పనుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జీఎం మీడియాతో మాట్లాడుతూ పుష్కరాలకు దాదాపు రైల్వే శాఖ ద్వారా సుమారు 30 లక్షల మందికి పైగా వచ్చే అవకాశం ఉందని, వారికోసం ప్రత్యేక రిజర్వేషన్ కౌంటర్లు, ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మిషన్ల ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి 600 ప్రత్యేక రెళ్ళను నడుపుతున్నట్టు చెప్పారు. వివిధ రైళ్ళకు 2వేల ప్రత్యేక కోచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. అదనపు విశ్రాంతి మందిరాలు, అదనపు మంచినీటి ట్యాప్‌లు, 100 టాయిలెట్స్ నిర్మించామని తెలిపారు. రాయపాడు, కృష్ణాకెనాల్, మధురానగర్, రామవరప్పాడు, గుణదల రైల్వేస్టేషన్‌లలో ఎల్ఈడీ టీవీలు, 10 ప్రాథమిక చికిత్స కేంద్రాలు, ప్రయాణికులు సామాన్లు భద్రపర్చుకునేందుకు ప్రతి రైల్వేస్టేషన్‌లో మూడు క్లాక్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

ఆర్పీఎఫ్ సిబ్బందితోపాటు స్పెషల్ ఆర్పీఎఫ్ ఫోర్స్, జీఆర్పీఎఫ్ సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. పర్యటనలో దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే ఉన్నతాధికారులతో పాటు ఏడీఆర్ఎం కె.వేణుగోపాలరావు, సీనియర్ డీసీఎం షఫ్లీ, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ పి.చైతన్య పాల్గొన్నారు.

## ప్రత్యేక రైళ్ల పేరుతో దోపిడీ

### - రైల్వేశాఖ తీరుపై విమర్శలు

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులను భారీగా దోచుకోవడానికి రైల్వేశాఖ సిద్ధమైంది. ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసి ప్రత్యేక చార్జీలను వసూలు చేయాలని నిర్ణయించింది. వేసవి సెలవులు, పర్వదినాల సందర్భంగా రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేసే 'సువిధ' పేరుతో ప్రత్యేక రైళ్ల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందుతోంది. ఆగస్టులో ప్రారంభం కానున్న కృష్ణా పుష్కరాల్లో కూడా ప్రత్యేక రైళ్లను నడిపి ప్రయాణీకుల జేబులను ఖాళీ చేయాలని నిర్ణయించింది. పుష్కరాల రద్దీని పురస్కరించుకుని ఆగస్టు 11వ తేదీ నుండి 24 వకూ 202 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. వీటిలో కొన్ని దూర ప్రాంతరైళ్లకు ప్రత్యేక చార్జీలను వసూలు చేస్తామని రైల్వే సీపీఆర్వో ఎం ఉమాశంకర్‌కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. దూర ప్రాంత రైళ్లలో ఒక సెకండ్ ఏసీ, ఒక త్రీటైర్ ఏసీ కోచ్‌లతోపాటు 7 నుండి 8స్లీపర్ క్లాస్ కోచ్‌లు, కొన్ని జనరల్ బోగీలు ఉంటాయి. ఈ ప్రత్యేక రైళ్ల చార్జీలు సాధారణ రైళ్ల చార్జీల కంటే అధికంగా ఉంటాయి.

### విశాఖపట్నం-విజయవాడ(350కి.మీ.) చార్జీలు

| తరగతి | తిరుమల ఎక్స్‌ప్రెస్(రూ) | పుష్కర స్పెషల్(రూ) | వ్యత్యాసం(రూ.) |
|---|---|---|---|
| సెకండ్ ఏసీ | 880 | 1145 | 265 |
| థర్డ్ ఏసీ | 615 | 865 | 250 |
| స్లీపర్ | 230 | 315 | 85 |

**తిరుపతి-విజయవాడ(386కి.మీ.) చార్జీలు**

| తరగతి | తిరుపతి ఎక్స్‌ప్రెస్ (రూ.) | పుష్కర స్పెషల్(రూ.) | వ్యత్యాసం (రూ.) |
|---|---|---|---|
| సెకండ్ ఏసీ | 910 | 1410 | 500 |
| థర్డ్ ఏసీ | 635 | 1025 | 390 |
| స్లీపర్ | 235 | 375 | 140 |

**సికింద్రాబాద్-విజయవాడ (313కి.మీ.) చార్జీలు**

| తరగతి | విశాఖ ఎక్స్‌ప్రెస్(రూ.) | పుష్కర స్పెషల్(రూ.) | వ్యత్యాసం (రూ.) |
|---|---|---|---|
| సెకండ్ ఏసీ | 795 | 1410 | 615 |
| థర్డ్ ఏసీ | 555 | 1025 | 470 |
| స్లీపర్ | 210 | 375 | 165 |

# బోట్ ఫంక్షన్లకు రెడీ



విదేశాల్లోనూ, సముద్రతీర నగరాల్లోనూ అందుబాటులో ఉన్న బోట్ పంక్షన్లు ఇకపై విజయవాడలో కూడా జరగనున్నాయి. ఇందుకోసం బెంగళూరుకు చెందిన ఛాంపియన్ యాచ్ కంపెని రూ. 2 కోట్లతో బోట్‌ను సిద్ధం చేసింది. బోట్ విహారాలకు, ఫంక్షన్లకు పేరుగాంచిన కేరళ సంస్థ టామీ ఆధ్వర్యంలో ఈ బోట్‌ను అందంగా తీర్చిదిద్దింది. మూడు అంతస్థులు కల ఈ బోట్‌లో రెండు ఏసీ బెడ్‌రూములు, వాష్‌రూములు, వంటగది, విశాలమైన హాలులు ఉన్నాయి. దీనిలో 200 మందికి దీనిలో విందుకార్యక్రమాలు జరుపుకోవచ్చు. పుట్టిన రోజు వేడుకలు, సంగీత కచేరీలు, సంగీత్, పెళ్లి రిసెప్షనల్లకు ఎంతో అనువుగా ఉంది. దీనికి సెంట్రల్ ఏసీ సౌకర్యం ఉంది. 62 ఇన్‌చెస్ టీవీలు రెండు పై అంతస్థు నుంచి వెన్నెల్లో అందాలను తనివితీరా తిలకిస్తూ విందును ఆస్వాదించవచ్చు. దీనిని తయారు చేయటానికి ఆరునెలల సమయం తీసుకుందని బోటు నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించిన టామీ తెలిపారు. నిజానికి ఇంత పెద్ద బోట్లు కేరళలో లేవని, రాజధాని ప్రాంతం కావడంతో దీన్ని తయారు చేశామని ఆయన తెలిపారు. దీని నిర్మాణంలో పాల్గొన్న వారెవ్వరికీ తెలుగు రాకపోయినా, ఇక్కడే వంట చేసుకొని రేయింబవళ్లు పనిచేశారు. బోటంతా లైట్లతో అందంగా అలంకరించి ఆహ్లాదంగా ఉంది. దీనిలో ఒక్కసారి ప్రవేశిస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశాల నుంచి రాగానే ఈ బోటును ప్రారంభిస్తారని టామీ తెలిపారు.

రాజధాని ప్రతినిధి – అమరావతి :



అధునాతన హంగులతో సిద్ధమైన.. బోటు..ఇదే..



బోటు నిర్మాణ పర్యవేక్షకుడు టామీ



బోటులో ఏర్పాటు చేసిన ఏసీ బెడ్‌రూమ్స్...



ఫంక్షన్లకు అనువైన..విశాలమైన...బోటు క్యారిడార్..

# పొగాకు రైతు సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడతా

– వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్



**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెంలోని పొగాకు వేలం కేంద్రాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి బుధవారం సందర్శించారు. వేలం విధానాన్ని పరిశీలించారు. అధికారులతో చర్చించారు.రైతుల సమస్యలపై పలువురు రైతు నాయకులు జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, తాను పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. పలు రైతు సమస్యలను ఆయన ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తీవ్రంగా విమర్శించారు. ప్రజలు చైతన్యవంతులై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొగాకు రైతుల సమస్యలను పోల్నాటి బాబ్జి, గాంధీ, కరాటం రెడ్డిబాబు, గడ్డమణుగు సత్యనారాయణ తదితరులు జగన్‌కు వివరించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు తెల్లం బాలరాజు, ఆళ్ల నాని, మేకా శేషుబాబు, కారుమూరి నాగేశ్వరరావు, గంటా మురళీరామకృష్ణ, మండవల్లి సోంబాబు, వందనపు సాయిబాలపద్మ, రాఘవరాజు ఆదివిష్ణు, కనమతరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చింతలపూడి ఎత్తిపోతల పథకంతో
# భూగర్భ జలవనరులు పుష్కలం

- కొవ్వాడ రిజర్వాయర్‌కు చింతలపూడి ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి నీరు
- రూ. 14 కోట్లతో పోలవరం నియోజకవర్గంలో అంతర్గత రహదారులు అభివృద్ధి
- పోలవరం ఎంఎల్ఏ శ్రీనివాసరావు



**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, కొయ్యలగూడెం :** జిల్లాలో భూగర్భ జలాలమట్టం ప్రమాదకరస్థాయికి పడిపోయిన కొయ్యలగూడెం మండలంలోని కొయ్యలగూడెం, గవరవరం తదితర మెట్ట ప్రాంత భూములలో చింతలపూడి ఎత్తిపోతల పథకంతో భూగర్భ జలవనరులు, మట్టం పెరిగి పుష్కలంగా నీరు లభిస్తుందని పోలవరం ఎంఎల్ఏ మొడియం శ్రీనివాసరావు చెప్పారు. పోలవరం, గోపాలపురం మండలాలకు చెందిన 17 వేల ఎకరాల మెట్ట భూములకు సాగునీరందించడానికి నిర్మించిన కొవ్వడ రిజర్వాయరుకు గత కొన్ని సంవత్సరాలుగా కనీసస్థాయికి కూడా నీరు చేరక పంటలకు నీరందటంలేదని చింతలపూడి ఎత్తిపోతల పథకం నుంచి ఉపకాల్వను తవ్వించి గోదావరి జలాలను కొవ్వాడ రిజర్వాయర్‌కు మళ్ళించి ఆ ప్రాజెక్టు ఆయకట్టు పొలాలకు సాగునీరందించేందుకు కృషి జరుగుతోందని ఆయన వెల్లడించారు. కొయ్యలగూడెం మ్డలం బోడిగూడెం పంచాయతీలోని బర్కిట్‌నగర్ గ్రామానికి చెందిన కాలేయ వ్యాధి బాధితురాలు నిమ్మగడ్డ సరస్వతికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 85,400ల చెక్కును అంకాలగూడెంలోని మండల తెలుగు రైతు అధ్యక్షుడు ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు ఇంటివద్ద బుధవారం ఎంఎల్ఏ శ్రీనివాసరావు అందజేశారు.

# పేరుకే 24 గంటల ఆసుపత్రి

**రాజధాని,ప్రతినిధి- తుళ్ళూరు :** తుళ్ళూరును రాజధాని ప్రాంతంగా ప్రకటించడంతో మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఈ ప్రాంత ప్రజలు భావించారు. కాని ఆచరణలో మాత్రం భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని, వైద్యసేవలు పూర్తి స్థాయిలో అందడంలేదన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమౌతోంది. తుళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకే 24 గంటల ఆసుపత్రి.. డాక్టర్లు మాత్రం అందుబాటులో ఉండరని గగ్గోలు పెడుతున్నా పట్టించుకునే నాధుడే లేడని రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రంకు వైద్యం కోసం తుళ్ళూరుతో పాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు వస్తుంటారు. గతంలో డాక్టర్లు స్థానికంగా ఉండేందుకు నిర్మించిన క్వార్టర్లు శిథిలం కావడంతో వాటిని తొల గించారు. ఏ.ఎన్.ఎం.ల శిక్షణ కోసం నిర్మించిన భవనాన్ని ప్రభుత్వం సీఆర్‌డీఏ కార్యాలయంగా మార్చివేసింది. దీంతో క్వార్టర్లు లేకపోవడంతో డాక్టర్లు డ్యూటీ ముగించుకొని వెళ్ళి పోతున్నారు. దీంతో రాత్రి వేళల్లో అత్యవసర వైద్యసేవలకు కింది స్థాయి సిబ్బందిపై ఆధారపడాల్సివస్తోందని ప్రజలు వాపోతున్నారు.రాజధాని ప్రాంతంగా ఉన్నప్పటికి 108 వాహనం సైతం లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాడికొండలో ఉన్న 108 వాహనం సకాలంలో రావడం లేదని,ఫలితంగా ప్రాణ నష్టం వాటిల్లే పరిస్థితులు దాపురిస్తున్నాయని మండి పడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరడంతో గత ఏడాది ఆగష్టు 29 వ తేదిన తుళ్ళూరు వచ్చిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు మంత్రులు పి. నారాయణ,ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ఆసుపత్రిని పరిశీలించారు.రూ.4.33 కోట్లతో 30 పడకల నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తామని,108 వాహనాన్ని సైతం అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు.

ఇందుకు అనుగుణంగా గత ఉగాది పర్వదినాన మంత్రి కామినేని సామాజిక ఆరోగ్యకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కాని ఆదిశగా పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతన భవన నిర్మాణం చేపట్టకుండా శిధిలావస్థలో ఉన్న ఆసుపత్రి భవనానికి ప్రస్తుతం మరమత్తులు చేసే పనులు నిర్వహించడం విమర్శలకు దారి తీస్తోంది.ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామి మేరకు సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో పాటు 108వాహనాన్ని సమకూర్చాలని ఈ ప్రాంత ప్రజానీకం కోరుతోంది.



తుళ్లూరులో సామాజిక ఆరోగ్య కేంద్రంకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కామినేని శ్రీనివాసరావు (ఫైల్)

# పేదల కోసమే తెలుగుదేశం పార్టీ

– రాష్ట్ర మంత్రి సుజాత

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డి గూడెం :** తెలుగుదేశం పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖా మంత్రి పీతల సుజాత పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెంలో గురువారం పట్టణ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం పట్టణ అధ్యక్షులు షేక్ ముస్తాఫా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి సుజాత మాట్లాడుతూ పేదల కోసమే తెలుగుదేశం పార్టీని ఎన్టీ రామారావు స్థాపించారని స్మరించారు. ఏ దేశంలో ఏ పార్టీకి లేని గౌరవం తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. క్రమశిక్షణ గల పార్టీ మనదేనని తెలిపారు. కార్యకర్తలు, నాయకుల మధ్య విభేదాలు, సమస్యలున్నా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ప్రతీ నెల జరిగే పార్టీ పట్టణ సమావేశానికి తాను హాజరవుతానని వివరించారు. తెలుగుదేశం పార్టీలో పోటీ ఉన్నా అది పార్టీకే ఉపయోగపడేలాగా ఉండాలని, మిగిలిన పార్టీలకు అవకాశం ఇవ్వకూడదని పలికారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వివరించిన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలోని లోకేష్‌నగర్‌లో నివాసం ఉంటున్న వారికి ఇళ్ళు, స్థలాల మంజూరుకు తహశీల్దారుతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణమునకు 5 ఎకరాల స్థలాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేసినందుకు అభి నందనలు తెలుపుతూ భవన నిర్మాణానికి మంజూరయిన రూ.1.80 కోట్లు తిరిగి వచ్చేటట్లు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా కోర్టు భవనాలకు, ఆర్డీవో కార్యాలయానికి సబ్‌ట్రెజరరీ తదితర కార్యాలయాలకు స్థలాల మంజూరుకు కృషి చేస్తున్నానని అన్నారు. నామినేటెడ్ పదవులు కొందరినే వరిస్తాయని, మిగిలిన వారికి పార్టీ ద్వారా తగు విధంగా న్యాయం చేస్తామని తెలిపారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకంలో తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా తెలుగురైతు అధ్యక్షులు అబ్బిన దత్తాత్రేయ తాను నివాసం ఉంటున్న రోడ్డు దుస్థితిని వివరిస్తూ గ్రాంటు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి సుజాత రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. జంగారెడ్డిగూడెంలో పాలిటెక్నిక్ కళాశాల భవనాలకు, డిగ్రీ కళాశాల భవనాలకు నిధులు మంజూరుచేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి అబ్బిన దత్తాత్రేయ స్థలాన్ని వితరణ చేయాలని, ఆ స్థలంలో రెండస్థుల భవనాన్ని దత్తాత్రేయ నిర్మించాలని మంత్రి కోరారు. దీనిపై కార్యకర్తల హర్షధ్వానాల మధ్య దత్తాత్రేయ అంగీకరించారు.

సమా వేశంలో పార్టీ సీనియర్ నాయ కులు మండవ లక్ష్మణరావు మాట్లా డుతూ జంగారెడ్డిగూడెంలో 150 మంది కార్యకర్తలకు బాధ్యతగల పదవు లిచ్చామని తెలిపారు. పట్టణంలోని దేవా లయాలకు, మసీదుకు త్వరలోనే కమి టీలను వేయిం చాలని మంత్రిని కోరారు. నగర పంచయతీ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం నగర పంచాయతీకి శాశ్వ తంగా నీటి ఎద్దడిని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎర్రకాలువ నుంచి రక్షిత పథకాన్ని మంజూరు చేయించాలని కోరారు.

పేరంపేటలో మండల పార్టీ సమావేశం : జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ పేరంపేటలో జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి పీతల సుజాత పాల్గన్నారు. పలువురు నాయకులు పలు సమస్యలను ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, మండల పార్టీ అధ్యక్షులు ముళ్లపూడి గంగాధర శ్రీనివాసరావు, జంగారెడ్డి దల్లి కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పీతల సుజాత

## హీరా హకీంకు ఆంధ్రరత్నం అవార్డు



**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డి గూడెం :** అర్పిత సాహిత్య స్వచ్ఛంద సంస్థ 15వ వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రతీ ఏటా ఇచ్చే అవార్డుల్లో భాగంగా తాను ఆంధ్రరత్నం అవార్డును అందుకున్నట్లు న్యాయవాది, పలు అవార్డుల గ్రహీత హీరాహకీం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, పేదలకు అందిస్తున్న న్యాయ సంబంధ సేవల నిమిత్తం తనకు ఈ అవార్డును అందించినట్లు ఆయన చెప్పారు. బెంగుళూరు విశ్రాంత న్యాయమూర్తి హెచ్‌ఎస్ రామకృష్ణ, సినిమాటోగ్రఫీ డైరెక్టర్ ఎం.వి.రఘు, ఏఎన్‌యూ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ. వి.బాలమోహన్‌దాస్, అర్పిత సంస్థ అధ్యక్షులు గణగళ్ల విజయకుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్ డైరెక్టర్ డా. వి.పి.సోములు (రిటైర్డ్), లా సర్కిల్ డైరెక్టర్, గీతం యూనివర్శిటీ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ పాల్గొన్నారు.

## న్యాయస్థానాలకు స్థలం మంజూరు చేయాలి



**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెంలో న్యాయస్థానాలకు స్థలం మంజూరు చేయాలని కోరుతూ జంగారెడ్డిగూడెం అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ రాష్ట్ర మంత్రి పీతల సుజాతకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం కోర్టులు జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రక్కన గల ఇరిగేషన్‌శాఖకు చెందిన ఎ. 3.36 సెంట్లు స్థలంలో రేకుల షెడ్డులలో న్యాయస్థానాలు నిర్వహింపబడుతున్నాయని, ఈ స్థలంలో కోర్టు భవనాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాల్సిందిగా కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సింహాద్రి కిషోర్‌కుమార్, కైకాల చంద్రశేఖర్, న్యాయవాదులు టీఎస్ఎన్ మూర్తి, అచ్యుత శ్రీనివాసరావు, పాములపాటి కృష్ణారెడ్డి, పీఎస్ఆర్‌కే లక్ష్మణరావు, మాడా రామ్మోహన్‌రావు, డి.నాగేశ్వరరావు, వై.సుగుణకుమారి, గాలం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.